Licenced to Post without Prepayment (AP/VJ-16/WPP/2012-13)

CARE
Super Speciality
Dental Hospital
• అత్యంత అధునాతన లేజర్ పరికరంతో చిగుళ్ల వ్యాధికి ప్రత్యేక చికిత్స.
• 7గురు స్పెషలిస్టు డాక్టర్లు కలిగిన ఏకైక సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల.
• రాష్ట్ర ప్రభుత్వ, APSPDCL(విద్యుత్ ఉద్యోగులకు), పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కలదు.
Dr. A. Swaroop Kumar Reddy
Professor in Endodontics
Pogathota, Nellore. Ph: 2303300

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

జమీన్‌రైతు

సంపుటి: 83 • సంచిక: 23 • 7-6-2013 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-



సిఎం దూకుడికి ముక్కుతాడు వేసే యత్నం!





ఆరోగ్య మంత్రి డిఎల్.రవీంద్రరెడ్డిని బర్తరఫ్ చేయడంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి ఉద్దేశం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. డిఎల్.రవీంద్రరెడ్డి చాలా సీనియర్ కాంగ్రెస్ వాది. కిరణ్ ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయని రోజులలోనే రాష్ట్ర మంత్రిగా పని చేశాడు. కాంగ్రెస్ అధికారంలో వున్నా లేకపోయినా, తనకు గుర్తింపు లభించినా లభించక పోయినా, మంత్రిపదవులు వచ్చినా రాకపోయినా కాంగ్రెస్ పట్ల విశ్వాసం, విధేయత కొనసాగించినవాడు. కడప జిల్లాలో వైఎస్ జగన్ ప్రాభవం ఎంతో కొంతైనా తగ్గించాలంటే డిఎల్ ఒక్కడే సమర్థుడన్న నమ్మకంతో కిరణ్‌కుమార్ రెడ్డి ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకొన్నాడు. కిరణ్ మీద డిఎల్‌కు కూడా అంతే అభిమానం వుండింది మొదట మొదట. అందువల్లనే లోక్‌సభ ఉప ఎన్నికలలో ఏకంగా జగన్ మీదనే పోటీకి దిగాడు. ఓడిపోతానని తెలిసి కూడా పార్టీ కోసం సాహసం చేశాడు. కానీ ఆ తర్వాత ఇద్దరి మధ్య వ్యవహారం చెడింది. అయితే డిఎల్ ఎప్పుడు కూడా ప్రత్యక్షంగా కిరణ్ మీద అసమ్మతి వ్యక్తం చేయలేదు. శంకర రావు, దామోదర రాజనర్సింహ వంటి అసమ్మతివాదులను ఎక్కదోలడంలో మాత్రం డిఎల్ ప్రమేయం చాలా వుంది. రాజకీయాలలో, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ రాజకీయాలలో ఈ పోకడ సర్వసాధారణం. కానీ కిరణ్ దాన్ని వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకొన్నాడు. ఈ మధ్య అధిష్టానం దగ్గర ఆయన పలుకుబడి బాగా హెచ్చింది. కర్ణాటక ఎన్నికలలో అడిగినదానికంటే అధికంగా చందా ఇచ్చాడని సోనియమ్మ సంతోషంగా వున్నాదట. ఆ సానుకూలతను తన రాజకీయ ప్రతిష్ట పెంచుకోవడానికి వాడుకొంటున్నాడు కిరణ్ కుమార్‌రెడ్డి. మొదట కళంకిత మంత్రుల రాజీనామాలు ఆమోదింప చేశాడు. ఆ వెంటనే డిఎల్ రవీంద్రరెడ్డి తొలగింపుకు అనుమతి సంపాదించుకొన్నాడు. ఆ సమయానికి డిఎల్ భారత దేశంలో లేడు. ఆయన వచ్చినంత వరకు వేచి వుండి, రాగానే రాజీనామా కోరి వుంటే ఇది ఇంత పెద్ద వివాదం అయ్యేది కాదు. కానీ ముఖ్యమంత్రిలో ఆ ఓర్పు లేదు. ఆలస్యం చేస్తే అధిష్టానం మనసు మార్చుకొంటుందేమో అన్న భావనతో దేశంలోలేని సహచర మంత్రిని బర్తరఫ్ చేసి సంచలనం సృష్టించాడు.

దీనిద్వారా ముఖ్యమంత్రి సాధించదలచిన లాభాలు రెండు. మొదటిది – ఢిల్లీలో తన మాట నెగ్గుతుందన్న సందేశం పార్టీ మొత్తానికి ఇవ్వడం. రెండవది – అసమ్మతి రాజకీయాలు నడుపుతున్న దామోదర రాజనర్సింహ, బొత్సా సత్తిబాబు, జానారెడ్డి వంటి వారికి ఒళ్లు దగ్గర పెట్టుకొని నడవమని హెచ్చరిక చేయడం.

ఇందులో రెండవ లక్ష్యం కొంత వరకు నెరవేరినట్లు కన్పించింది మొదట. బొత్సా, జానా, దామోదర రాజనర్సింహలు గందరగోళానికి గురైనారు. హుటాహుటిన ఢిల్లీకి పరుగెత్తుకొని వెళ్లి అధిష్టానం దగ్గర గోడు గోడుమని మొత్తుకొన్నారు. అక్కడ వారికి ఏమీ హామీ లభించిందో తెలియదు కానీ, ఆ తర్వాత వారి మాట తీరు మారిపోయింది. అటు డిఎల్ కూడా, దీన్ని పెద్ద రాద్ధాంతం చేయలేదు. కిరణ్ మీద ఘాటు విమర్శలు చేయలేదు. సాదా సీదాగా సరిపెట్టాడు. అందుకు పరిశీలకులు చెప్తున్న కారణం – ఢిల్లీ నాయకులు ఆయన్ను నిలువరించారని. సోనియాగాంధీకి చెప్పకుండా సిఎం దుందుడుకు చర్యకు పాల్పడ్డాడని, కొంత సమయం ఇస్తే సిఎం తోక కత్తిరిస్తామని ఢిల్లీ పెద్దలు డిఎల్‌కు మాట ఇచ్చారట. దానితో ఆయన ఆవేశాన్ని అదుపు చేసుకొని, సర్దుకపోయాడు.

ఎన్నికలకు ఏడాది కూడా వ్యవధిలేని పరిస్థితులలో, కాంగ్రెస్ పార్టీ ఆ ఎన్నికలలో కనీసం మూడవ స్థానమైనా తెచ్చుకొంటుందా అన్న అనుమానం వున్న ఆందోళనలో కిరణ్‌కుమార్‌రెడ్డి తన వ్యక్తిగత ప్రతిష్ట కోసం, కక్ష సాధింపు కోసం సీనియర్ మంత్రులను భ్రష్టు పట్టిస్తున్న తీరు అధిష్టానానికి ఎంతమాత్రం నచ్చడం లేదని చెప్తున్నారు.

కర్ణాటక ఎన్నికలలో భారీ విరాళం ఇచ్చాడన్న సానుభూతి ఒక ప్రక్కన వున్నా, అందుకోసం ఒక రాష్ట్రంలో పార్టీని నాశనం చేసుకోవడానికి ఢిల్లీ నేతలు సిద్ధంగా లేరు. వారి పరిస్థితి ఇరకాటంలో చిక్కుక పోయింది పాపం. కిరణ్‌ను మందలిస్తే, రాష్ట్ర పార్టీలో క్రమశిక్షణ పతనమై పోతున్నది. అట్లని కిరణ్‌ను ప్రోత్సహిస్తే పార్టీలో సీనియర్లందరూ నిరుత్సాహానికి గురౌతున్నారు. అది పార్టీకి ఎన్నికలలో చెప్పలేని చేటు చేస్తుంది. ఇప్పటికే జగన్ ఒక పక్క, టిఆర్‌ఎస్ మరొకప్రక్క కాంగ్రెస్ వాదులలో వలసలు సృష్టిస్తున్నారు. ఈ వారంలో ఇద్దరు ఎమ్పీలు పార్టీ వదలి పోయారు. ఈ వలసలను నివారించడంలో ముఖ్యమంత్రి ఏ కొంచెం కూడా సఫలం కావడం లేదు. ఆయన మాట విన్పించుకొనే వాడు పార్టీలో ఎవడూ లేడు. ఆయన మాట నమ్మేవాడు అసలే లేడు.

ఎన్నికలు ఏడాదిలో పెట్టుకొని ముఖ్యమంత్రి మార్పు అనేది ఆత్మహత్యా సదృశ్యం అవుతుంది. అట్లని కిరణ్‌ను నిగ్రహించకుంటే అసలుకే మోసం వస్తుంది. ఉభయతారకంగా కిరణ్‌కు ముక్కుతాడు వేయడానికి డి.శ్రీనివాస్‌ను రంగంలోకి దించుతారన్న వార్త ఒకటి తాజాగా విన్పడుతున్నది. తెలంగాణ అభివృద్ధి మండలి పేరిట ఒక సంస్థ పెట్టి, దానికి పెద్దమొత్తంలో నిధులు, పరిపాలనా స్వేచ్ఛ ఇచ్చి, డి.శ్రీనివాస్‌కు అప్ప చెప్పాలన్న ఆలోచన వుందని తెలుస్తున్నది. దానివల్ల తెలంగాణ ప్రాంతంలో ముఖ్యమంత్రి ప్రమేయం ప్రాభవం తగ్గిపోతాయి. కోస్తాలో చిరంజీవి, బొత్సా, తెలంగాణలో డి.శ్రీనివాస్, మర్రి శశిధర్‌రెడ్డిలను పెద్దరికం స్థానంలో పెట్టాలన్నది ఢిల్లీ పెద్దల ఆలోచన అట. అదే జరిగితే ముఖ్యమంత్రి తోక కత్తిరించి, సున్నం పెట్టడమే అవుతుంది. కిరణ్‌కుమార్‌రెడ్డి అంత దూరం తెచ్చుకొంటాడా లేక మంత్రులతో సయోధ్య పాటించి పరువు నిలుపుకొంటాడా అన్నది వేచి చూడాలి.

• స్థానిక ఎన్నికలతో...

రసవత్తర రాజకీయ వినోదం!

పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలకు సన్నాహాలు మొదలయ్యాయి. అధికారులు తమ పని తాము చేసుకొని పోతున్నారు. మునిసిపిల్ వార్డులు, పంచాయితీలు, మండలాలకు ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల ప్రక్రియ జరిపిస్తున్నారు. ప్రభుత్వం చెప్పే మాట నిజమైతే జులై, ఆగష్టు నెలలో పంచాయితీలకు, సెప్టెంబర్‌లో మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగిపోతాయి.

జిల్లాలో ఇప్పుడు ప్రధాన రాజకీయ పార్టీలు మూడు. అయితే ఏ ఒక్కరు కూడా ఈ ఎన్నికలకు సిద్ధంగా లేరు. ఏడాది లోపల శాసనసభ ఎన్నికలు పెట్టుకొని ఈ తలనొప్పి ఎట్లా భరించాలో అర్థం కాక తికమక పడుతున్నాయి మూడు పార్టీలు కూడా. కాంగ్రెస్ కొంత నయం. అధికారంలో వున్నారు కాబట్టి మందీ మార్బలం, డబ్బు దస్కం ఇబ్బందులు వుండవు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బాగా బలిసి వున్నారు. ప్రజాధనం అందినంత దోచుకొని మూటలు కట్టుకొని వున్నారు. అందులో కొంత కరగ దీయడం వారికి పెద్ద కష్టం కాకపోవచ్చు. కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం ఈ ఎన్నికలు లేనిపోని పీడ క్రింద లెక్క. వరసగా రెండు సాధారణ ఎన్నికలు, మధ్యలో ఒకటికి మూడు ఉప ఎన్నికలలో ఓటమి ఎదుర్కొని బాగా నీరసించి పోయి వుంది ఆ పార్టీ. నేతల దగ్గర, గ్రామస్థాయి కార్యకర్తల దగ్గర కూడా చిల్లిగవ్వ లేదు. ఎన్నికలంటే చందా ఇచ్చే పుణ్యాత్ములు అసలే లేరు. ఎన్నికలలో పోటీకి దిగాలంటే ఆస్తులమ్ముకోవడం ఒక్కటే మార్గం. అంత తెగింపు వల్ల సాధించేది ఏమీ వుండదన్న నీరసం. గెలుస్తామన్న నమ్మకం లేదు. ఒకవేళ గెలిచినా దక్కేది అసలే లేదు.

జగన్ పార్టీకి డబ్బుకు కొరత లేదు. ఈ పార్టీలో కొత్త తరం రాజకీయవాదులు చాలామందే పుట్టుకొని వస్తున్నారు. వారిలో నూటికి తొంభై మంది రియల్ ఎస్టేట్, కాంట్రాక్టులు, బ్రాందీ అంగళ్ల వంటి వ్యాపారాలలో వుండేవారు కావడం గమనార్హం. రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వారు చాలా తక్కువ. చేతిలో డబ్బు వుంది. జగన్ మీద అభిమానం వుంది. గెలుస్తామన్న విశ్వాసం వుంది. అందువల్ల ఎన్నికలకు బాగా వురవుర లాడుతున్నారు.

కొరవ 14వ పేజీలో



చదువులా? చావులా?

తమ పిల్లల చదువుల మీద తల్లితండ్రులలో విపరీతమైన ఆసక్తి, ఆతృత రోజురోజుకు పెరిగిపోతున్నది. పిల్లలను చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు తల్లితండ్రులు. మధ్య తరగతి కుటుంబాలతో పాటు, నిరుపేద సంసారాలలో సైతం పిల్లల చదువు ప్రముఖ స్థానం వహిస్తున్నది. అందుకోసం తల్లితండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి, వాచ్ మెన్లుగానో, సెక్యూరిటీ ఏజన్సీలోనో చిరుద్యోగాలలో చేరుతున్నారు. వచ్చే ఆ కొద్దిపాటి జీతం రాళ్లను అతి జాగ్రత్తగా పోగేసి, పిల్లల బడి ఫీజులు కడుతున్నారు. అందుకోసం అర్ధాకలితో మాడుతున్నారు. ఆ బాధను సంతోషంగా అనుభవిస్తున్నారు. ఒక మోస్తరు ఆదాయం వున్న మధ్య తరగతి కుటుంబాలు కూడా పిల్లల చదువు కోసం చిన్న చిన్న త్యాగాలు చేయక తప్పడం లేదు. నెలసరి ఖర్చులలో స్వచ్ఛందంగా కోత విధించుకోక తప్పడం లేదు.

దీనికంతటికీ కారణం – చదువు అంటే ఇంజనీరింగ్, ఐఐటి, మెడికల్ మాత్రమే అనే అభిప్రాయం బలపడి పోవడం. ఆ ఉన్నత విద్య ప్రభుత్వ కాలేజీలలో చదివితే అసాధ్యమన్న భావన ప్రబలి పోవడం. కార్పొరేట్ కళాశాలలో చదివితే మాత్రమే కోరుకొన్న కాలేజీలలో కోరుకొన్న కోర్సు దొరుకుతుందన్న ప్రచారం ఇంజనీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నత విద్య అభ్యసించిన పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడం, జీవితంలో స్థిరపడడం చూస్తున్న తల్లి తండ్రులు తమ పిల్లలు కూడా అటువంటి స్థిరమైన జీవన సుఖాన్ని పొందాలని ఆశపడుతున్నారు.

అయితే ఈ బలహీనతను సొమ్ము చేసుకోవడంలో కార్పొరేట్ కళాశాలలు ప్రదర్శిస్తున్న వ్యాపార దృక్పథం, దోపిడీ తత్వం మాత్రం చాలా ఆందోళన కల్గిస్తున్నది. తమ కాలేజీలలో చదివే వారికి మాత్రమే ర్యాంకులు, సీట్లు వస్తాయనే భ్రమను కల్పించడంలో సఫలీకృతం అవుతున్న రెండు మూడు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు తల్లితండ్రులను పిండారీలు, దగ్గుల కంటే హీనంగా దోచుకొంటున్నాయి. కేవలం పొద్దున బడికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వచ్చే విద్యార్థుల నుంచి కూడా లక్ష నుంచి రెండు లక్షల రూపాయల ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి ఈ కార్పొరేట్ కాలేజీలు. వీటిలో ఇంటర్మీడియేట్ చదివించాలంటే ఐదారు లక్షల రూపాయలు ఖర్చయి పోతున్నది. ఆ భారం మోయడం మధ్య తరగతి కుటుంబాలకు కూడా సాధ్యం కావడం లేదు. ఇక సగటు మనుషుల సంగతి చెప్పనే అవసరం లేదు.

ఈ కార్పొరేట్ కాలేజీలలో చదివిన వారికి మాత్రమే కోరుకొన్న ర్యాంక్, కోరుకొన్న కాలేజీ దొరుకుతుందన్నది ప్రచారం. కానీ ఆ కాలేజీలలో చదువు సామాన్యుడి నెత్తిన పెను భారం. ఈ మానసిక ఒత్తిడి, అశాంతి భరించలేక సగటు జీవులు అనుభవిస్తున్న బాధ అంతా ఇంతా కాదు. నిజానికి ఈ ఒకటి రెండు కార్పొరేట్ కళాశాలలు చేస్తున్న ప్రచారాలలో నిజం కంటే అబద్ధం పాలే జాస్తి. వారి కాలేజీలలో చదివే విద్యార్థుల సంఖ్య లక్షలలో వుంటున్నది. కానీ వారి కాలేజీల ద్వారా ర్యాంకులు, సీట్లు సాధిస్తున్న విద్యార్థుల సంఖ్య వేలల్లో మాత్రమే వుంది. ర్యాంక్ సాధించిన పిల్లల ఫోటోలు మాత్రమే పత్రికలలో వస్తాయి. ప్రచారం జరుగుతుంది. ఏ ర్యాంకూ రాని వారి సంగతి మాట్లాడే వారే వుండరు. తల్లి తండ్రులకు ఆ నిజం తెలియక, పైపై ప్రచారాలకు భ్రమసి తమ జీవితాలను హారతి కర్పూరం చేసుకొంటున్నారు.

జమీన్‌రైతు

విద్యారంగం నుంచి ప్రభుత్వం పక్కకు తప్పుకోవడం వల్ల జరుగుతున్న నష్టం ఇది. కార్పొరేట్ కళాశాలల దోపిడీ నుంచి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపడం అవసరం. మొదటగా, ఈ కాలేజీల అసత్య ప్రచారాలను మాన్పించాలి. వారి సంస్థలలో చదివిన మొత్తం విద్యార్థులు ఎంత మంది, వారిలో సీట్లు సాధించిన వారెంత మంది అన్న నిజాన్ని తప్పనిసరిగా ప్రకటింపచేయాలి. మరొక ప్రక్క ప్రభుత్వ కాలేజీలను ప్రస్తుత సామాజిక అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలి. పరీక్షలలో మార్కులు, ర్యాంకులు ఇప్పటి అవసరం. దానికి తగినట్లే ప్రభుత్వ కాలేజీల నిర్వహణ మార్పు చేయడం పెద్ద కష్టం కాదు. అదే జరిగితే పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేసిన వారౌతారు. చదువులు తల్లితండ్రుల పాలిట చావులుగా మారకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

జనవాక్కు

మనీస్కీం బాధితులకు డబ్బులివ్వండి!

జిల్లాలో మనీస్కీం బాధితులు వేల సంఖ్యలో వున్నారు. గత రెండేళ్లుగా మనీస్కీం బాధితులు డబ్బులు వస్తాయని తమ బతుకులు ఏదో ఒక విధంగా బాగు పడతాయని విశ్వసిస్తున్నారు. కానీ ఇప్పటివరకు హిమ్ సంస్థకు చెందిన ప్రధాన నిందితుడు కృపాకర్, ప్రధాన ఏజెంట్‌ను అరెస్ట్ చేయలేదు. చెన్నైకు చెందిన అశ్వనీకుమార్, జయరాజ్‌లు క్రిస్టియన్ ట్రస్ట్ ఫండ్ పేరుతో ఇంకా మోసాలు చేస్తూనే వున్నారు. న్యూవిజన్ ఫౌండేషన్, ట్రాగో ఫార్మా సొసైటీలపై ఛార్జిషీట్లు సిద్ధంగా ఉన్నాయని దాదాపు ఆరు నెలల నుంచి చెబుతూనే వున్నారు. ఈ సంస్థల ద్వారా ప్రజలకు 13కోట్ల రూపాయలు రావాలి. ఈ వ్యవహారాలపై ప్రభుత్వ స్పందన మరీ ఘోరంగా వుంది.

మందా బాబ్జీ నెల్లూరు

నిస్వార్థ నేతలు కావాలి!

మహిళలకు రాజకీయాల్లో ఇంత శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహిళలు రాజకీయాల్లోకి రావాలన్న డిమాండ్ చాలా రోజులుగా ఉంది. దీనివల్ల ఒరిగేదేమీ ఉండదు. ఎందుకంటే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్, మాయావతి, తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, రాష్ట్ర హోం మంత్రి సబితలపై అవినీతి ఆరోపణలున్నాయి. వీరు అవినీతి పరులనే ప్రజలు నమ్ముతున్నారు. సోనియాగాంధీ మన రాష్ట్రంపై తొమ్మిదేళ్లుగా అధికారం చెలాయిస్తున్నారు. ఈమె వల్ల స్త్రీలకు ఒరిగిందేమీ లేదు. ఢిల్లీ నగరం బలాత్కారాల రాజధాని అయ్యింది. అక్కడ పరిపాలిస్తున్నది సోనియాగాంధీ, షీలా దీక్షిత్‌లు. పరిపాలించేది స్త్రీలా, పురుషులా అనేది ముఖ్యం కాదు. నిస్వార్థపరులు, నీతిపరులు సమర్థులు రాజకీయాల్లోకి వచ్చి గెలిస్తేనే మన సమాజం మారుతుంది.

పి.అరుణకుమారి నెల్లూరు

సినిమా టిక్కెట్ ధర పెంపకం అన్యాయం

నెల్లూరులో సినిమా టిక్కెట్ల రేట్లు పెరిగిపోయాయి. మల్టీప్లెక్స్ థియేటర్లలో అత్యధికం 80 రూపాయలు, అత్యల్పం 60 రూపాయలు. అధ్వాన్నంగా ఉన్న ద్వితీయ శ్రేణి థియేటర్లలో అత్యధికం 70 రూపాయలు, అత్యల్పం 20 రూపాయలుగా చేశారు. పిల్లలతో ఆటోలో సినిమాకు వెళ్తే నలుగురు కుటుంబ సభ్యులున్న వారు వెయ్యి రూపాయల నోటు ఖర్చుపెట్టాలి. దీన్ని భరాయించలేక 20 రూపాయలకు బజారులో క్యాసెట్లు తెచ్చుకొని ఇంటిల్లిపాది కొత్త సినిమాలు చూస్తున్నారు. జనం సినిమాలు చూడడం మానడం వల్లే టీవీ సీరియళ్లకు క్రేజు పెరిగింది. సినిమా టిక్కెట్ల రేట్లు విపరీతంగా పెంచుకొంటూ పోవడం వల్లే రాష్ట్రంలో వందలాది సినిమా హాళ్లు మూతబడ్డాయి. ప్రస్తుతమున్న థియేటర్లలో

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

11-6-1943
పేజీలు : 4 వెల: అణా

నెల్లూరు ముచ్చట్లు
బిరుదములు

గూడూరు వాస్తవ్యులు యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి గారికిని, మాదరాజు గూడూరు వాస్తవ్యులు అత్తివరపు వెంకట్రామిరెడ్డి అనే చక్కెరరెడ్డి గారికిని, ప్రభుత్వం రావుసాహెబు బిరుదాలిచ్చి సత్కరించింది. అప్పటి డివిజనల్ వార్ కమిటీ ఆర్గనైజర్లయిన (1).అబ్బయ్యనాయుడు, (2).పొణకా గోవిందురెడ్డి, (3).చక్కెర రెడ్డి, (4).యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి మింజుమలె 4గురిని రా.సా.తో సత్కరించారు.

జిల్లా యుద్ధ కమిటీ అధ్యక్షులైన రా.సా, ఒవ్వేటి విశ్వనాధరావు గారికి రావు బహదూర్ యిచ్చారు. ఎ.ఎస్.కృష్ణారావు గారి నిర్యాణంతో గోల్పోయిన రావు బహదూర్ బిరుదాన్ని తిరుగా మనం సంపాయించుకున్నా మన్నమాట.

కొన్ని సంవత్సరాలుగా రాజభక్తిలో మునిగితేలిన ఈ వ్యక్తి ఇక తరించి పోతాడన్నమాట.

కమ్మవారిలో తానొకడే జిల్లా బోర్డు సభ్యుడైతే తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తిరస్కరిస్తానన్నట్లు రావు బహదూర్‌కు తక్కువ బిరుదు వస్తే తిరస్కరిస్తామంటున్న చక్కెరరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి గారలు త్యాగశీలి పద్మానాయుడు గారి మాదిరి తిరస్కరిస్తారేమో చూడవలసి యున్నది. మరిగలిస్తే మిత్రుడైన కంచెర్ల లక్ష్మీనరసింహం శెట్టి గారిని, యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి గారిని తరతమ భేదములు లేకుండా ప్రభుత్వం సమాన ఆదరం చూపినందుకు సంతోషించాలె. ఐతే కంచెర్లశెట్టి గారికంటే లక్ష్మీనారాయణ రెడ్డి గారు ప్రభుత్వ దృష్టిలో 6 మాసాలు వెనుకబడ్డారనే విషయం గమనార్హం.

50 ఏళ్ల క్రితం ఈవారం

7-6-1963
పేజీలు: 12 వెల: 0-20 న.పై

మానవులు – మర్యాదలు!
నమస్కారాల ఉద్దేశ్యం ఏమి?

అసలు ఈ నమస్కారాలలో ఉద్దేశ్యమేమి? మానవజాతి యెవరికి వారుగాను, మాటకు మాట, దెబ్బకు దెబ్బగాను వుండే మోసస్ ధర్మశాస్త్రపు దినాల్లో దూరాన్నుండే "నా చేతుల్లో ఏ ఆయుధాలు లేవు; ఇరువురం క్షేమంగాను, నిస్సంశయంగాను సమీపించు కొనవచ్చును" అనే హామీ కొరకే రెండు చేతులను జోడించే అలవాటుగానీ, కరచాలనంగానీ, ఆలింగనంగానీ, కర్‌దోంగానీ, సాష్టాంగంగాని, నడుము వంగిన సలాములు కానీ ఏర్పడి యుండవచ్చు. క్రమేణ సంఘ బలిమి, కట్టుబాట్లు పెరిగేకొద్దీ ఇది గౌరవ చిహ్నంగా మారిపోయింది.

భార్యల మార్పు కూడా అతిథి పూజే!

అతిథి సత్కారంలో కూడా అనేక దుస్సంఘటనలు జరుగుచుండును. పేరుబడ్డ అతిథులు ఇంటికి అరుగుదెంచినపుడు ఎదిగిన అవివాహితయైన కుమార్తెనుగానీ, లేనియెడల తన భార్యనుగానీ ఆ రాత్రికి సమర్పించడం వేదకాలపు హైందవులలో అతిథి పూజగా పరిగణమింపబడుతుండేది. ఇప్పటికి ఆస్ట్రేలియా, న్యూగినీ ప్రాంతపు ఆదివాసులలో ఈ అలవాటు లేకపోలేదు. ఈ మర్యాదను ఆస్ట్రేలియా ఆదివాసుల రాజు యింట అనుభవించిన ఒక అమెరికా దేశస్థుడు, ఆ రాజు అమెరికాకు తన అతిథిగా వచ్చినపుడు బదలు మర్యాదకు తన భార్య సమ్మతించనందున అతిథి సత్కారంలో కుంటుపడి, అతని ఆగ్రహానికి కొన్ని సంవత్సరాల క్రిందట గురికావలసి వచ్చెను. భువనైక సుందరియైన తన రాణి పద్మినీదేవిని చిత్తూరుకోటలోని అద్దములో చూచి తృప్తిపడతానని బొంకిన ఢిల్లీ చక్రవర్తి అల్లాయుద్దీన్ ఖిల్జీ మాటను నమ్మి, మర్యాద కొరకు నమ్మరాని తురకను సాగనంపుటకు కోట దాటిపోయిన భీమసింగు, ఖైదు చేయబడి, తల ప్రాణము తోకకు వచ్చి తప్పించుకొనిన కథ చరిత్ర ప్రసిద్ధమైనది.

–వెన్నెలకంటి రాఘవయ్య

నెల్లూరు ముచ్చట్లు

చినుకులు రాలాయి!

ఎండలకు అల్లాడిపోయిన నెల్లూరీయులను 5వ తేదీ పడిన తొలకరి చినుకులు పరవశింపజేశాయి. రుతు పవన ప్రభావం వల్ల ఈ నాలుగు చినుకులు రాలాయి. మంచి జల్లు కురిస్తే బాగుంటుందని అందరూ కోరుకొంటున్నారు. దేవుడు కరుణించాలి.

మెడికల్ కాలేజిలో ప్రవేశాలు లేవు!

నెల్లూరీయుల చిరకాల స్వప్నం మెడికల్ కాలేజి మంజూరైనా దీనిలో ఈ ఏడాది ప్రవేశాలు లేకుండా పోయాయి. కారణం మెడికల్ కాలేజి భవనాలు సిద్ధం కాలేదు. అవసరమైన సిబ్బంది, ప్రొఫెసర్ల నియామకాలు కొన్ని చేపట్టినా ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్న భవన నిర్మాణం పునాదులు దాటలేదు. ఇప్పటికైనా ఈ భవన నిర్మాణంపై ఉన్నతాధికారులు శ్రద్ధ పెడితే వచ్చే విద్యా సంవత్సరానికైనా మెడికల్ కాలేజి సిద్ధమవుతుందనవచ్చు.

డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ సుధాకర్!

అడిషినల్ డిఎంఅండ్‌హెచ్‌ఓగా పనిచేస్తుండిన డాక్టర్ సుధాకర్ ఇన్‌ఛార్జ్ డిఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మాశిలామణి మే 31వ తేదీ పదవీ విరమణ చేశారు. డాక్టర్ సుధాకర్‌నే డిఎంఅండ్‌హెచ్‌ఓగా నియమితులయ్యే సూచనలున్నాయి.

రమేష్‌రెడ్డి కుమార్తె పెళ్లికి ఎన్టీఆర్ తనయులు!

మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి కుమార్తె తారకలక్ష్మి, కార్తీక్‌రెడ్డిల వివాహం మే 30వ తేదీ నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహానికి దివంగత ఎన్టీ రామారావు తనయులు నందమూరి రామకృష్ణ, నందమూరి జయశంకరకృష్ణ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి వెళ్లారు. వరుని తండ్రి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వైకాపాకు ముఖ్యుడు కావడంతో ఆ పార్టీ అగ్రనేత వైవి సుబ్బారెడ్డి కూడా ఈ వివాహానికి విచ్చేశారు.

వ్యక్తిగతంగా బిజీగా ఉండి పెళ్లికి రాలేకపోయిన ఆర్థిక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 2వ తేది నెల్లూరు వచ్చి రమేష్‌రెడ్డి ఇంటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు.

డిఆర్వోకు అదనపు బాధ్యతలు!

డిఆర్వో పి.రామిరెడ్డి జడ్పీ సిఇఓ, జిల్లా పంచాయితీ అధికారిగా కూడా అదనపు బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ సిఇఓ అకస్మాత్తుగా అస్వస్థుడు కావడంతో ఆయన ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తుండిన డిపిఓ బాధ్యతలను కూడా డిఆర్వో స్వీకరించాల్సి వచ్చింది. అయినా డిఆర్వో రామిరెడ్డి మరెన్ని బాధ్యతలనైనా స్వీకరించి నిర్వహించగల సమర్థుడులెండి.

విలీన గ్రామాలకు నగర విద్యుత్!

నెల్లూరు కార్పొరేషన్‌లో విలీనం చేసిన 15 గ్రామాలకు 3వ తేది నుంచి నగర ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కోరిన వెంటనే ఈ ఏర్పాట్లు చేసినందుకు ట్రాన్స్‌కో ఎస్ఇ నందకుమార్‌ను ఆయన అభినందించారు. ఈ ఏర్పాటులో విద్యుత్ కోతలు తగ్గడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషిస్తున్నారు.

మెంటల్ వివేకా!

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్వాధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడడంతో ఆయనపై కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. వివేకానందరెడ్డి పెద్ద రాజకీయ బుకీ అని, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దయాదాక్షిణ్యాలతో ఎమ్మెల్యే అవడంతో పాటు ఆయన తమ్ముడిని ఆర్థిక మంత్రిగా చేసుకొన్నాడు. పదవులను అడ్డం పెట్టుకొని కోట్లు దోచుకున్న ఆనం బ్రదర్స్‌లో అగ్రజుడైన వివేకానంద రెడ్డికి మెంటల్ వచ్చిన దృష్ట్యా ఆయన్ను హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో గానీ విశాఖపట్నంలోని మెంటల్ ఆసుపత్రిలో గానీ చేర్చను ముఖ్యమంత్రి చొరవ చూపాలని ప్రసన్నకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.



సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ఐదు లక్షల రూపాయల విరాళం అందచేసిన వదాన్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న శాసనమండలి సభ్యుడు వాకాటి నారాయణరెడ్డి. ప్రక్కన మరో పారిశ్రామిక దిగ్గజం శ్రీ సిటీ అధినేత రవి సన్నారెడ్డి.

రాసలీలల ఈఈ!

నెల్లూరు ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ ఈఈ మునిరెడ్డి పొదలకూరులోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో ఓ మహిళతో వ్యభిచరిస్తూ పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిపోయాడు. ఈ గ్రంథసాంగుడు రెండు కోట్ల రూపాయల విలువైన పనులు టెండర్లు లేకుండా ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించినందు వల్ల ఆయన ఈ నిషా ఖుషీ పార్టీని ఏర్పాటు చేశాడట. కానీ ఈ విషయం బయటకు పొక్కడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. మునిరెడ్డి గారికి ఈ పనులు మామూలేనట. ఈయనపై తేలిక సెక్షన్లు నమోదు చేయడంతో బెయిల్ వచ్చేసి బయటపడిపోయాడు. ఈ అధికారిపై శాఖాపరమైన చర్యలేవీ తీసుకోకపోవడం విమర్శకు దారితీసింది.

మునిరెడ్డి వంటి మహిళాలోలు

కొరవ 14వ పేజీలో

కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును
నెల్లూరు జిల్లా,
నార్తురాజుపాళెం,NH-5,
6 లైను ఆనుకొని బాంబే రోడ్
కనెక్టింగ్ హైవే
నాలుగురోడ్ల జంక్షన్, రెడ్డి భవన్
ఆనుకొని అనేక విద్యాసంస్థల
మధ్య సుమారు 3 ఎకరాల
కమర్షియల్ భూమి అమ్మబడును.
అన్ని రకములైన విద్యాసంస్థలు,
మల్టిప్లెక్స్ కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్,
కట్టదలచుకున్న వారికి
అనుకూల స్థలము.
99890 77477
98481 70146

వజ్రం - బంగారం - వెండి
ఫ్యాక్టరీ అవుట్‌లెట్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై*
తరుగు 6% నుండి - కూలి లేదు.
వెండి వస్తువులపై*
తరుగులేదు - కూలిలేదు.
డైమండ్స్ పై 10% తగ్గింపు*
*T&C Apply
గోల్డ్ ప్యాలెస్
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్ : 2331133, 2327611

సిల్వర్ ఫ్యాక్టరీ అవుట్‌లెట్
925 STERLING SILVER*
EXPORT QUALITY
వెండి వస్తువులపై*
తరుగు లేదు, కూలి లేదు.
*T&C Apply
సిల్వర్ ప్లాజా
EXCLUSIVE SILVER SHOW ROOM
(A Unit of Gold Palace)
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్ : 2331132, 2331121

LLF లిల్లీ లిటిల్ ఫ్లవర్ SCHOOL
Recognised by the Govt of A.P
Vedayapalem, Nellore-4 Ph:2328334
31 సంవత్సరాలుగా SSCలో క్రమంతప్పని
అత్యుత్తమ ఫలితాలే మా విద్యాబోధనకు నిదర్శనం.
E.C.NARAYANA REDDY
Founder
9.8
M.Sai Likhitha
HT No: 1317106226
Analysis
Maths - 10/10 - 32
Science - 10/10 - 31
Social - 10/10 - 31
9 పాయింట్లకు పైగా
సాధించిన విద్యార్థులు 26
9.8
P.Anuja
HT No: 1317106503
ఇప్పటికి, ఎప్పటికీ వేదాయపాళెంలో విశాలమైన ప్రాంగణము
కల్గిన ఏకైక విద్యా సంస్థ LLF
ప్లే క్లాసు నుండి పదవ తరగతి వరకు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
సంప్రదించండి
పి.కృష్ణచైతన్య B.E
కరస్పాండెంట్

ర్యాంకులైనా, గ్రేడులైనా వైఖరిమారని మా ఫలితాలు...
ఎల్లప్పుడు హిమాలయ శిఖరాలే...
P.Anjali 9.8 Y.SaiSravya 9.7 Shabreen 9.7
K.Lakshmi Prasanna 9.7 G.Lakshmi Priya 9.7
K.SaiKartikeya 9.7 Mehtaj 9.5 T.Satvika 9.5
A1 గ్రేడు సాధించిన వారు 14 A2 గ్రేడు సాధించిన వారు 8
అడ్మిషన్లు జరుగుచున్నవి
కరస్పాండెంట్
వై.మల్లిఖార్జునరెడ్డి MA. MPhil., BEd.
శిల్పా స్కూల్
(Recognised by the Govt Of A.P)
opp : రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, రెవిన్యూ కాలనీ
దర్గామిట్ట, నెల్లూరు - 524004. ఫోన్ : 2308544
ఆంగ్లోఫిల్ స్కూల్
(Recognised by the Govt Of A.P)
opp : టిటిడి కళ్యాణ మండపం, దర్గామిట్ట
నెల్లూరు - 3. ఫోన్ : 2322728

గజిబిజి గందరగోళం!



● నెల్లూరు కార్పొరేషన్‌లో డివిజన్ల విభజన తీరిది.

నెల్లూరు కార్పొరేషన్‌లో శివారు గ్రామాలను కలుపుతూ కొత్తగా తయారుచేసిన డివిజన్ల విభజన తాలుకు వివరాలు తలకెక్కించుకోవడం కంటే డాక్టరేట్ చేయడమే సులభమనవచ్చు. కార్పొరేషన్ పరిధిలో 50 డివిజన్లు ఉంటే కొత్తగా 15 గ్రామాలతో కలిపి 54 డివిజన్లు చేశారు. సహజంగా ఇటువంటి సరికొత్త విభజన జరిగినప్పుడు చదువులేని వారికి సైతం అర్థమయ్యేలా తమ ప్రాంతాలు ఏ డివిజన్‌లో ఉన్నాయో స్పష్టంగా తెలిసేలా విభజన చేయాలి. ఆ వివరాలు అధికారులు ప్రకటించాలి. కానీ ఇప్పుడు ప్రకటించిన హద్దుల వివరాలు తెలుసుకోవాలంటే ముందు సర్వే నెంబర్లు తెలుసుకోవాలి. సర్వే నెంబర్లపై రిజిస్ట్రార్ కార్యాలయంలో వారికి మినహా రాజకీయ పార్టీల వారికి, ప్రజలకు అవగాహన తక్కువ. ప్రజలకు డివిజన్ల విభజన అర్థం కాకూడదనే గజిబిజి గందరగోళంగా ఈ విభజనచేసి పారేశారు. కార్పొరేషన్‌లో వార్డు నెం.1 విస్తరించిన ప్రాంతాల్లో కోడూరుపాడు, మైపాడురోడ్ల పేర్లున్నాయి. రెండవ వార్డులో నవలాకులతోట రోడ్డు, నరుకూరు రోడ్డు, అల్లీపురం ఉన్నాయి. 3వ వార్డులో పెన్నానది పరీవాహక ప్రాంతంలోని సర్వే నెం.2062లోని ప్రాంతాలున్నాయి. 4వ వార్డులో జాకీర్‌హుస్సేన్ నగర్, జాఫర్‌సాహెబ్ కాల్వ, రంగనాయకులపేట రైల్వేగేటు సరిహద్దుగా ఉన్నాయి. 5వ వార్డులో జాకీర్‌హుస్సేన్‌నగర్ రోడ్డు చివర, మధురానగర్, కిసాన్‌నగర్ ప్రాంతాలు, 6వ వార్డులో పెన్నాపై కట్టిన కొత్త బ్రిడ్జి, సర్వే నెం.343/1, 245, 247, 248లోని ప్రాంతాలున్నాయి. ఏడవ వార్డులో పెద్ద చెరుకూరు గ్రామం, నరుకూరురోడ్డు, రాజుపాళెం గ్రామాలు, రాయపు హరిజనవాడ వరకు ఈ వార్డు వెళ్తుంది. 8వ వార్డులో చింతారెడ్డిపాళెం, వావిలేటిపాడు, ధనలక్ష్మీపురం ప్రాంతాలు, నారాయణ మెడికల్ కాలేజి వస్తాయి. 9వ వార్డులో సర్వే నెంబర్ 86, 307, 308, 258, 246, 224/1, 220, 222, 223లోని ప్రాంతాలు వస్తాయి. ఈ వార్డు హద్దులు కాస్త విస్తృతంగా వున్నాయి. 10వ వార్డు సర్వేపల్లి కాల్వను ఆనుకొని వుండే ఉస్మాన్‌సాహెబ్‌పేట, ఎసినగర్, సరస్వతినగర్‌లలో సాగుతుంది. 11వ వార్డు మళ్లీ నరుకూరురోడ్డు, నరుకూరు మసీదు వీధి, షాదీమంజిల్ ప్రాంతాలన్నీ తిరుగుతుంది. 12వ వార్డు శెట్టిగుంటరోడ్డు, అరుణాచలం వీధి, నరుకూరురోడ్డు, సర్వేపల్లి కాలువ దాటి రంగనాయకులపేట రైల్వే క్రాసింగ్ రోడ్డు వరకు వస్తుంది. 13వ వార్డు జాకీర్‌హుస్సేన్ నగర్ రోడ్డు, లింగ బలిజవీధి, అరుణాచలంవారి వీధి, జాఫర్‌సాహెబ్ కాల్వ హద్దులుగా ఉంటుంది. 14వ వార్డు ఎసినగర్, లక్ష్మీనగర్, ప్రాగ్ జ్యోతి స్కూల్, బాలాజీనగర్ ఆంధ్రా బ్యాంక్ మీదుగా సర్వేపల్లి కాల్వ వరకు వస్తుంది. మొత్తంమీద నగరంలోని వార్డుల స్వరూపం అర్థం చేసుకోను కష్టపడక తప్పని పరిస్థితులున్నాయి. వీటిలో పోటీచేసి నిలవడం ఇంకెంత కష్టమో? వార్డులను ముక్కలు చెక్కలు చేసిన వారు సైతం గెలవలేని విభజనగా దీన్ని పేర్కొనవచ్చు.

టెక్నో... ఈ టెక్నో పేర్లు జాన్తానై!

● స్కూళ్ల ముద్దు పేర్లపై ప్రభుత్వాగ్రహం

జిల్లావ్యాప్తంగా ఏర్పాటై వున్న ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం చేదు కబురు జారీ చేసింది. ఇక నుంచి ఏ సంస్థ పేరుతో విద్యాశాఖ నుంచి పాఠశాల నిర్వహణకు అనుమతి పొందారో అదే పేరును సూచిస్తూ పాఠశాల బోర్డులను ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుంది. విద్యాశాఖ నుంచి ఒక పేరుతో గుర్తింపు పొంది, మరొక పేరుతో బోర్డులను ఏర్పాటుచేస్తే అటువంటి విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే టెక్నో, ఒలింపియాడ్, ఈ-టెక్నో, పబ్లిక్ స్కూల్ అనే పేర్లతో పలు ప్రైవేటు విద్యాసంస్థల పేరుతో కూడిన భారీ హోర్డింగ్‌లను ఏర్పాటుచేసి వున్న సంగతి జిల్లా వాసులకు తెలిసిందే. ఒక ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు కోసం గుర్తింపు పొంది వివిధ ప్రాంతాల్లో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు రాకపోయినా కూడా ముందుగానే విద్యార్థులను చేర్చుకుంటూ డొనేషన్లు వసూలు చేస్తున్నారు. తల్లితండ్రులు కూడా గుర్తింపు వుందా లేదా అన్న దానిపై పరిశీలన చేయకుండా తమ పిల్లలను చేర్పిస్తున్నారు. పాఠశాల పేరుతో ఏర్పాటుచేసే బోర్డులో జిల్లా విద్యాశాఖ నుంచి గుర్తింపు పొందిన ఆర్‌సి నెంబర్‌ను విధిగా పేర్కొనాలి. కానీ ప్రైవేటు సంస్థలు ఏర్పాటుచేసే బోర్డుల్లో గుర్తింపు పొందిన నెంబర్‌ను అసలు వేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కొత్త ఉత్తర్వులతోనైనా అధికారులు స్పందించి బోగస్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

నెల్లూరులో వైవి సుబ్బారెడ్డి!

● కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయం సందర్శన



వైవి సుబ్బారెడ్డికి స్వాగతం పలుకుతున్న శ్రీధర్‌రెడ్డి.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి కోఆర్డినేటర్లు పాటుపడాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మే 30వ తేది నెల్లూరు నగరంలో జరిగిన తన కుటుంబ సన్నిహితుల వివాహానికి హాజరైన ఆయన పనిలోపనిగా మాగుంట లేఅవుట్‌లోని పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేస్తున్నాయి. మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు బాగా చేరువ కావాలన్నారు. రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా నిలిచిందని, కొత్త కార్యాలయాన్ని కూడా శ్రీధర్‌రెడ్డి ఆదర్శవంతంగా నిర్వహించాలన్నారు. పార్టీ కార్యక్రమాలతోపాటు నిరంతరం సేవా కార్యక్రమాలు కూడా ఆయన నేతృత్వంలో చేయడం అభినందనీయమన్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చిన వైవి సుబ్బారెడ్డికి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, పాశం సునీల్‌కుమార్, మేరిగ మురళి సాదర స్వాగతం పలికి పట్టు శాలువాతో సత్కరించారు.



మూలస్థానేశ్వరాలయంలో రాహుకేతు మండపం!

● వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వదాన్యతతో నిర్మాణం

నెల్లూరు మూలపేటలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో కొత్తగా కట్టిన రాహుకేతు మండపాన్ని జంట ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, శ్రీధర్‌కృష్ణారెడ్డి ఇటీవల ప్రారంభించారు. ఈ మండపం నిర్మాణానికి పారిశ్రామికవేత్త, వదాన్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పది లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు రాహుకేతు పూజలు చేయించుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న దృష్ట్యా, ఇక్కడే పూజలు చేయించుకోను ఈ మండపం నిర్మాణానికి నడుం బిగించానన్నారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి రాహుకేతు పూజ, కాలసర్ప పూజ, అష్టాదశవిధ పంచ దోష నివారణ పూజ, నాగేంద్ర స్వామికి వెండి నాగాభరణానికి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు.



నాగపడిగను తీసుకువస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.

రాహుకేతు దోష నివారణ పూజలు వారంలో మూడు రోజులు మంగళ, శని, ఆదివారాల్లో మాత్రమే మూలస్థానేశ్వరాలయంలో జరుగుతాయి.

చిత్తూరుకు నీటి తరలింపును అడ్డుకొంటాం!

మనుబోలులో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



కండలేరు జలాశయం నుండి చిత్తూరు జిల్లాకు నీటిని తరలిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఇటీవల మనుబోలు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 4టిఎంసిల నీటిని కనుపూరు కెనాల్ ద్వారా చిత్తూరు జిల్లాకు తరలించాల్సి వుండగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పైపులైనువేసి అక్రమంగా నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దీనికి ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకరించడాన్ని విమర్శించారు. జిల్లా రైతుల నోరుకొట్టి నీటిని తరలించాలని చూస్తే అడ్డుకొంటామన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా వున్న కాలంలో కడప, అనంతపురం జిల్లాలకు నీటిని తరలించాలని చూస్తే అడ్డుకొన్న సంగతిని గుర్తు చేశారు. మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు జూన్ 10నుండి నియోజకవర్గాల్లో పర్యటించి కార్యకర్తలను చైతన్య పరుస్తామన్నారు.

విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్‌కు అటానమస్ హోదా!

ఘనత పొందిన జిల్లాలోని తొలి ఇంజనీరింగ్ కాలేజ




విద్యానగర్ ఎన్‌బికెఆర్‌లోని ఇసిఇ విభాగపు భవనం.

విద్యానగర్ ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. ఈ మేరకు యుజిసి నుంచి అనుమతి వచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో పై విషయాలను ఆయన వెల్లడించారు. డీమ్డ్ యూనివర్శిటీ స్థాయికి చేరుకోవడానికి తొలి అడుగు వేసినట్లు తెలిపారు. ఇకపై కళాశాలను స్వయం ప్రతిపత్తితో నిర్వహిస్తామని, కొత్తగా లభించిన అటానమస్ హోదాతో భవిష్యత్తు అవసరాలకు తగినట్లు మార్పులు, చేర్పులతో మరింతగా ఇంజనీరింగ్ కళాశాలను అభివృద్ధి పరుస్తామన్నారు. వివిధ రంగాల్లోని నిపుణుల సహాయ సహకారాలతో విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఇప్పటికే ఎన్‌బికెఆర్‌కు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు వున్న సంగతిని గుర్తు చేశారు. మరోసారి ఈ గుర్తింపు కోసం దరఖాస్తు చేసి వున్నామన్నారు. ఎఐఎఫ్‌ఆర్‌సి ఫీజుల ప్రాతిపదికన ప్రభుత్వ సంస్థ అయిన రెగ్యులేటరి కమిషన్ తమ కళాశాలను రాష్ట్రంలోని టాప్‌టెన్ కళాశాలల్లో ఒకటిగా గుర్తించారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాయలసీమ రీజియన్ పరిధిలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.



విడివోగా జిల్లా అంతా పనిచేసిన పి.శివరామ్‌దాస్ మనుమడు, రైస్ బ్రీడింగ్ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌బాబు కూతురు సౌందర్యలహరి, నాగేశ్వరరావు వివాహం 23వ తేది నెల్లూరు ఎమ్‌సిఎస్ కళ్యాణ మండపంలో జరిగింది.



నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట వాసి అరిశా బాలసుబ్రహ్మణ్యం కుమారుడు కార్తికేయ వెంకట విశ్వమహేష్, వెంకట నాగప్రత్యూషల వివాహం మే 29వ తేది జిపిఆర్ గ్రాండ్ కళ్యాణ మండపంలో జరిగింది.

గూడూరు సబ్ కలెక్టర్ ఆఫీసులో దొంగలు పడ్డారు!

నాయుడుపేట భూముల వివరాల కంప్యూటర్ చోరీ

గూడూరు డివిజన్‌లో ఇటీవల కొంతకాలంగా జరుగుతున్న దొంగతనాలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పోలీసులకు ఈ దొంగతనాలను అరికట్టడం, దొంగలను పట్టుకోవడం సవాల్‌గా మారింది. ఈ పరిస్థితుల్లో సబ్‌కలెక్టర్ కార్యాలయంలోనే దొంగతనం జరగడం చర్చనీయాంశమయ్యింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి విలువైన వస్తువులు వుండవని తెలిసినా దొంగలు కార్యాలయంలోకి చొరబడి కంప్యూటర్, వీడియో కాన్ఫరెన్స్‌కు ఉపయోగించే పరికరాలు, ఎల్‌సిడి టివిని దొంగిలించుకపోయారు. సబ్ కలెక్టర్ ఆఫీసులోనే దొంగతనం జరగడం, అందులోనూ విలువైన సమాచారం నిక్షిప్తమై వుండే కంప్యూటర్‌ను తస్కరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో కార్యాలయ సిబ్బంది హస్తం వుండివుండవచ్చునన్న సందేహాలు వినవస్తున్నాయి. అందులోనూ ఆఫీసులోని మిగతా ఏ కంప్యూటర్‌లను తాకకుండా లోపలగదిలో ఓ మూలన వుండే కంప్యూటర్‌నే దొంగలించడం వెనుక ఇంటి దొంగల పాత్ర వుందనే ఆరోపణలు వస్తున్నాయి. త్వరలో నాయుడుపేట రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కానుండడంతో ఆ ఏరియాకు సంబంధించిన భూముల వివరాలు ఈ కంప్యూటర్‌లో పొందుపరచబడి వున్నాయట. విలువైన సమాచారం కోసమే ఈ దొంగతనం జరిగివుండవచ్చునన్న అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆనుకొని వుండే సబ్‌కలెక్టర్ ఆఫీస్‌లో దొంగతనం జరగడం పోలీసుల పనితనాన్ని తెలియజెప్తున్నది.

నిరసన ప్రదర్శనల్లోనూ వర్గపోరే!

గూడూరు వైకాపా నాయకుల తీరిది

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో ఇటీవల కొంతకాలంగా వర్గ విబేధాలు బట్టబయలవుతున్న సంగతి తెలిసిందే. అవకాశం దొరికినప్పుడల్లా ఎవరికి వారు ప్రత్యేకంగా తమ గ్రూపులతో బలప్రదర్శన చేస్తున్నారు. ఈ కోవలోనే ఇటీవల వైఎస్ జగన్ జైలుకు వెళ్లి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ పార్టీకి చెందిన నేతలు గూడూరులో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంతవరకు బాగానే వున్నా నియోజకవర్గ సమన్వయకర్తలుగా వుంటూ వర్గాలుగా విడిపోయి వున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పాశం సునీల్‌కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ బాలచెన్నయ్యలు వేరువేరుగా ఈ నిరసన చేపట్టడం పట్టణంలో చర్చనీయాంశమయ్యింది. పాశం సునీల్ వర్గం క్లాక్‌టవర్ సెంటర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించగా, బాలచెన్నయ్య గ్రూపు మార్కెట్ సెంటర్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం నుంచి కరణాల వీధిలో గల చెన్నకేశవస్వామి ఆలయం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. వీరిద్దరూ కాకుండా వైఎస్‌పై అభిమానంతో ఏ పదవులు ఆశించకుండా పార్టీ స్థాపించిన నాటి నుంచి తన చేతి చమురు వదిలించుకొని పని చేస్తున్న బత్తిన విజయకుమార్ తన అనుచరులతో కొనేటిమిట్ట నుండి నిరసన ప్రదర్శన చేశారు.

కలువాయిలో పంచాయితీల ఎన్నికల సందడి!

ప్రజాసేవలో తరిస్తున్న నాయకులు

అధికారం కోసం నేతలు ఎన్ని సర్కస్ ఫీట్లయినా చేస్తారనేది పలుమార్లు నిరూపితమయ్యింది. ఇదే కోవలో కలువాయిలోని పలువురు నేతలకు పంచాయితీ ప్రజలపై ఎక్కడలేని అభిమానం పొంగుక వచ్చింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో ఆశావహులు ఓటర్లనూ ఆకట్టుకొనేందుకు హామీలు గుప్పించడంతోపాటు పనులు కాల్తో చెప్తే చేత్తో చేసేస్తున్నారు. వైఎస్ఆర్ పార్టీకి చెందిన నేతలైతే పోటీలు పడుతున్నారు. పంచాయితీ ఓసి జనరలైతే వైకాపాలోని మేకపాటి వెంకటనరసారెడ్డి, అనిల్‌వర్గం నుండి మాకిరెడ్డి కృష్ణారెడ్డి సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగేందుకు పోటీపడుతున్నారు. అదే ఓసి మహిళ అయిన పక్షంలో వెంకటనరసారెడ్డి ఇంటి నుండి మహిళను అభ్యర్థిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తుండగా, అనిల్ వర్గం నుండి చల్లారామకృష్ణారెడ్డి భార్యను పోటీ చేయించాలని భావిస్తున్నారు. ఇరువర్గాల నేతలు పంచాయితీ పరిధిలోని అన్ని వర్గాలు, కులాల ప్రజలను తమ వైపు తిప్పుకొనేందుకు అభివృద్ధి పనుల పేరిట లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ముందస్తుగా ఓటర్ల అవసరాలు కనిపెట్టి అవి తీర్చేందుకు తంటాలు పడుతున్నారు. నరసారెడ్డి పంటకాలువల పూడికతీత, ముస్లిం పాళెంలో పీర్లచావిడి భవనం, హరిజనవాడలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టగా, అనిల్‌కుమార్‌రెడ్డి, రఘురామిరెడ్డి కలసి పంటకాలువల పూడికతీత, అరుంధతివాడలో మంచినీటి వైపులైన్లు, కుమ్మరిపాలెలో దేవాలయానికి ప్రహరీగోడ ఏర్పాటు చేశారు. ఎక్కడ పెళ్లిళ్లు జరిగినా, ఎవరైనా మరణించినా అక్కడ వాలిపోయి కుటుంబసభ్యులను కలుసుకొని పరామర్శలు చేస్తున్నారు. మద్యాన్ని తెచ్చి పెడుతున్నారు. కలువాయిలో అప్పుడే ఎన్నికల సందడి నెలకొనింది.





• వైద్యం చేయని

తురిమెర్ల పిహెచ్‌సి వైద్యులు!

... వస్తే వస్తారు లేకుంటే రారు.

దగదర్తి మండలంలోగల తురిమెర్ల ప్రాథమిక వైద్య కేంద్రంలో వైద్య సేవలు అందడం లేదు. అన్ని వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా వుంది ఈ వైద్య కేంద్రం పరిస్థితి. డాక్టర్లు, వైద్య సిబ్బంది వున్నా చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం ఈ ఆరోగ్య కేంద్రానికి వస్తే పట్టించు కొనే వారే వుండరు. పేరుకు వైద్యులు, సిబ్బంది వున్నా వారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు. సిబ్బంది లో అధికభాగం దూరప్రాంతాల నుండి వచ్చేవాళ్లే కావడం తీరిక చేసుకొని వచ్చి కొద్దిసేపు వుండి రిజిస్టర్‌లో సంతకాలు చేసిన తర్వాత కొంతసేపు బాతాఖానీ కొట్టి పనైపోయిందని వెళ్లిపోతుంటారని, వైద్యం కోసం వస్తే సిబ్బంది అందుబాటులో వుండకపోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని మండలంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దగదర్తి మండలంతోపాటు బోగోలు, అల్లూరు, ఇస్కపల్లి, కొడవలూరు, తలమంచి, దగదర్తి, జలదంకి, వింజ మూరు, సంగంలోగల ప్రాథమిక వైద్యశాలల్లోను ఇలాంటి పరిస్థితులే ఎదురౌతుండడంతో ప్రజలు ప్రైవేట్ వైద్యులను, వైద్యశాలలను ఆశ్రయించాల్సి వస్తోంది.



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నెల్లూరు శాంతినికేతన్ విద్యార్థులను అభినందిస్తున్న డిఇఓ మువ్వా రామలింగం, ప్రక్కన కరస్పాండెంట్ మోసెస్.

పస్తులతో పారిశుద్ధ్య కార్మికులు!

గత ఏడు నెలలుగా జీతాలు అందక పారిశుద్ధ్య కార్మికులు పస్తులుంటున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఉదయగిరిలో. పంచాయితీ పరిధిలో దాదాపు 23 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తు న్నారు. వీరికి అందాల్సిన జీతభత్యాలు ఏడు, ఎనిమిది నెలలుగా అందకపోవడం, అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు వెళ్లబోసుకొన్నా ఫలితం లేకపోవడంతో ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. పంచాయితీ నుంచి ఊరేగింపుగా వచ్చిన పారిశుధ్య కార్మికులు అధికారుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. నిధులున్నప్పటికీ అధికారులు కావాలని జీతాలు చెల్లించకుండా వేధిస్తున్నారని వాపోయారు. రెక్కాడితేగాని డొక్కాడని తాము, తమ కుటుంబాలు ఈ కారణంగా ఆకలితో అలమటిం

ఉదయగిరి పంచాయితీలో పరిస్థితిది.

చాల్సి వస్తోందని, రోడ్డున పడాల్సి వస్తోందని ఆవే దన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ అయినా జోక్యం చేసుకొని బకాయిపడ్డ ఏడు నెలల జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు.

తెలుగుదేశంకు అధికారం ఖాయం!



కలిగిరిలో బీద రవిచంద్ర

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల కలిగిరి మండలంలో జరి గిన మినీమహానాడులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ బొల్లినేని రామారావు కార్యా లయంలో జరిగిన ఈ సమావేశంలో రవిచంద్ర మాట్లాడుతూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తొమ్మిదేళ్ల కాంగ్రెస్‌పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, విద్యుత్‌ఛార్జీలు పెరిగి సామాన్య ప్రజలు మోయలేని భారంతో అల్లాడుతున్నారన్నారు. మరో వైపు విద్యుత్‌కోతలతో జీవనోపాధి కోల్పోయి చిన్నా చితక వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజ లకు వివరించి వారిని చైతన్యపరచి ప్రభుత్వ వ్యతి రేక పోరాటాలను మరింతగా చేపట్టాలన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేసిన సుదీర్ఘ పాదయాత్ర పార్టీ క్యాడర్‌లో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజ యం తధ్యమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతా డని జోస్యం చెప్పారు. బొల్లినేని రామారావు మాట్ల డుతూ పార్టీలో చిన్నచిన్న విభేదాలున్నా అవన్నీ మరచి అందరూ ఐక్యంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నేతలు జొన్నల గడ్డ రామానాయుడు, బిజ్జం బలరామిరెడ్డి, బివి. రామారావు, కృష్ణారెడ్డి, మేదరమెట్ల సుబ్బరామా నాయుడు, వెంకటాద్రి, నరసింహులు, మస్తాన్ రెడ్డి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం రాజీవ్‌గాంధీ!


• కావలిలో విష్ణువర్ధన్‌రెడ్డి

దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసు కోవాలని మాజీ శాసనసభ్యుడు కాటంరెడ్డి విష్ణు వర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజీవ్ జయంతి సం దర్భంగా కావలిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మొదటగా ట్రంకురోడ్డులో వున్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. స్వచ్ఛమైన, నూతన రాజ కీయాలకు రాజీవ్ నాందిపలికారని కొనియాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ముఖ్యంగా యువత రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి, రక్షణ లక్ష్యంగా గాంధీ కుటుంబం పని చేస్తున్నాదని, వారి త్యాగాలకు వెల కట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ యానాదిశెట్టి, గోసాల గోపాలరెడ్డి, అమరా యాదగిరి, కనమర్లపూడి నారాయణ, గంధం ప్రస న్నాంజనేయులు, పందిటి కామరాజు, రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, రషీద్, దస్తగిరి, కరిముల్లా, అమీర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని బ్రహ్మోత్సవం!

ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోగల నల్లగొండ్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. మే 24నుంచి ఆరంభమైన ఈ ఉత్సవాలు 28 తేదితో ముగిసాయి. లక్ష్మీ సమేత నృసింహస్వామిని దర్శించుకొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఈ ప్రాంతంలో కోలాహలం నెలకొనింది. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్గించ డంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఆలయ ధర్మకర్తల మండలి.

20వ వర్ధంతి



జననం 1-7-1897

మరణం 13-6-1993

స్వర్గీయ అక్కరాజు రామమూర్తి గారు

1923 నుంచి 1954 వరకు నెల్లూరు విఆర్ హైస్కూల్‌లో వందల కొలది విద్యార్థుల ప్రేమాభిమానాలను గడించిన ఉత్తమ ఉపాధ్యాయుడు.
ఆయనను ప్రేమతో స్మరించుకొంటూ...

మనుమడు: అక్కరాజు వేంకట రమణ
(S/O A.T.Srinivasa Rao)
CHIEF MECHANICAL ENGINEER
KOLKATTA PORT TRUST
ph : 9674720039

మరియు

సుష్మ, రుతిక, విశ్వధృత్

లాభాల బాటలో వవ్వేరు బ్యాంక్!



కోఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శం

బుచ్చిరెడ్డిపాళెంలో గల వవ్వేరు కోఆపరేటివ్ రూరల్ బ్యాంకులో 2012–13 సంవత్సరానికి సంబంధించి కోటి రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆ బ్యాంక్ ఛైర్మన్ సూరా శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఇటీవల బ్యాంకు ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. 1957 సంవత్సరంలో రైతుల ఆర్థిక అవసరాలు తీర్చేందుకు ఏర్పాటైన వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంకు ప్రస్తుతం 8,901 మంది సభ్యత్వం కల్గివుందన్నారు. రైతులకు సంబంధించిన దాదాపు 97లక్షలు బ్యాంక్‌లో వుందన్నారు. అలాగే డిపాజిట్లు, రిజర్వ్ ఫండ్ కలిపి 25కోట్ల 48లక్షల రూపాయలు వున్నాయని వివరించారు. రైతులకు వ్యవసాయ రుణాలు, బంగారు నగలపై రుణాలు 22 కోట్ల రూపాయల వరకు ఇచ్చివున్నట్లు తెలిపారు. స్టేట్‌బ్యాంక్‌తోపాటు ఇతర ఏ బ్యాంకులకు వవ్వేరు బ్యాంకు అప్పులేదన్నారు. మార్చి 2013 నాటికి సిబ్బంది జీతభత్యాలు, ఇతరత్రా ఖర్చులు పోను కోటి 53వేల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయం నుంచి 15 శాతం షేరు మొత్తంపై డివిడెండు ఇచ్చేందుకు చర్యలు చేపట్టమన్నారు. వ్యవసాయ రుణాలు పొందే రైతులకు ఉచితంగా గడ్డపారలను అందజేస్తున్నామన్నారు. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వవ్వేరు బ్యాంక్ సహకార బ్యాంక్ రంగంలో ప్రథమ స్థానంలో వుందని, ముందు ముందు మరితంగా దీనిని అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు షేక్ షఫీ, మేనేజర్ దొడ్ల రమణయ్య యాదవ్, డైరెక్టర్లు నారాయణ రావు, చిల్లకూరు శ్రీనివాసులరెడ్డి, తిరుమలేష్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



దుగరాజపట్నం ఓడ రేవును సాధించిన ఎమ్పీ చింతామోహన్‌ను తిరుపతిలో కలసి అభినందిస్తున్న పిసిసి కార్యదర్శి ఉదత వెంకట్రావు. బిసి నాయకులు రఘురామ్, నారాయణ యాదవ్, ఉల్లిపాయల శంకరయ్య తదితరులు.

• కావలిలో

అన్నమయ్య సంకీర్తనల పోటీలు!

ఘనంగా జరిగాయి.

తెలుగు భాషా సారస్వతాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని కావలి ఆర్‌డిఓ సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. జ్ఞానం, సాహిత్యం, కళలు, కళాత్మక విలువలకు పుట్టినిల్లయిన తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలు ప్రపంచదేశాలకు మార్గదర్శకాలన్నారు. తాళ్లపాక అన్నమయ్య శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సద్భావన – సాధన సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల కావలి పట్టణంలో అన్నమాచార్య సంకీర్తనాలాపన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌డిఓ తెలుగు సాహిత్య ప్రభావం అన్నమయ్య సంకీర్తనల్లోని పరమార్థాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. భారతీయ సమాజాన్ని పదకవితలతో ఆధ్యాత్మికంగా ఏకం చేసిన అన్నమయ్య గొప్ప వాగ్గేయకారుడని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి అన్నమయ్య కీర్తనల్లోని సారాంశాన్ని వివరంగా చెప్పి సాహిత్యంపై తనకు పట్టు వుందని నిరూపించారు. ఈ సందర్భంగా చారిత్రక పరిశోధకులు పివి.సుబ్బారావు అన్నమాచార్య వేషధారణలో అలరించారు. కీర్తనల పోటీల్లో సీనియర్స్ విభాగంలో కార్తీక్ భరద్వాజ్, ధీరజ్, ఐశ్వర్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ విభాగంలో సాయికుమార్, భానుసాయి, వైష్ణవి వరుసగా మొదటి మూడు స్థానాలను సాధించారు. ఈ కార్యక్రమంలో గోవింద రెడ్డి, మాల్యాద్రి, మారుతిరామ్, జయచంద్ర, సాయిశ్రీధర్, ఉమాశర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆగ్రహం!

విద్యుత్ కోతలను నిరసిస్తూ డిఇ కార్యాలయం ముట్టడి.

వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామంటూ రైతులు కావలిలో ట్రాన్స్‌కో డిఇ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బిజెపి సీనియర్ నేత కందుకూరి వెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని సిరిపురం, చలంచర్ల, పెద్దారం, కొత్తపల్లి, అరసపాళెం తదితర గ్రామాలకు చెందిన షుమారు వందమందికిపైగా రైతులు మే 27న ట్రాన్స్‌కో కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్వాకం కారణంగా విద్యుత్ సరఫరాలేక, సాగునీరు అందక పంటలు నిలువునా ఎండిపోతున్నాయని, ఫలితంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో సాగునీటి సమస్య తీవ్రంగా మారిందన్నారు. అసలే వర్షభావం కారణంగా పంటలు కాపాడుకొనేందుకు సతమతం అవుతుంటే ట్రాన్స్‌కో తీరు వలన తీవ్రంగా దెబ్బతిని పోతున్నామని రైతులు బాధపడ్డారు. దీనిపై పలు మార్లు ట్రాన్స్‌కో అధికారులను కలసి గోడు వెళ్ల బోసుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు కార్యాలయాన్ని ముట్టడించడంతో ఉద్రిక్తత తలెత్తింది. చివరకు డిఇ రమణాదేవి, ఎడిఇ జనార్దన్ తదితరులు చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

శాడిస్ట్ విఆర్వో!

బాడుగరింట్లో కుప్పలుగా పేట్టాదారు పాసుపుస్తకాలు

రైతులకు పాసుపుస్తకాలు మంజూరు చేయకుండా నెలల తరబడి తిప్పకొంటున్న విఆర్ఓ వ్యవహారశైలిని ప్రత్యక్షంగా చూసిన ఆర్‌డిఓ తీవ్రంగా స్పందించిన ఘటన జలదంకి మండలంలో చోటు చేసుకొంది. ఇటీవల జలదంకిలో ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్ భవన ప్రారంభోత్సవానికి కావలి ఆర్‌డిఓ విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయన్ను కలుసుకొని పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకొని చాలా కాలమయ్యిందని, విఆర్ఓ ఇంతవరకు ఒక్కరికీ వాటిని అందజేయలేదని, దీనివల్ల రుణాలు పొందలేక పోతున్నామని, తప్పని సరి పరిస్థితుల్లో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పుతెచ్చుకోవాల్సి వస్తోందని తమ గోడు వెళ్ల బోసుకొన్నారు. దీంతో తక్షణం స్పందించిన ఆర్‌డిఓ, బాధ్యుడైన విఆర్ఓ మస్తాన్‌రెడ్డిని పిలిచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమంది రైతులు పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. దీనికి విఆర్ఓ సరైన సమాధానం చెప్పలేక నీళ్లు నమలడంతో ఆయన విఆర్వో ఇంటికి వెళ్లి చూడగా ఆ ఇంట్లో కుప్పలుగా పాసుపుస్తకాలు పడివుండడంతో చూసి ఆశ్చర్యపోయారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకొంటూ రైతులతో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అంటూ మండిపడ్డారు. దీనిపై పూర్తి సమాచారం ఇవ్వాలని తహశీల్దార్‌ను ఆదేశించడంతో రైతులు శాంతించారు.

శాంతినికేతన్ హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ)

మిలటరీకాలని, కొండాయపాళెంగేటు దగ్గర, నెల్లూరు -4.

ఫోన్స్ : 0861-2327373, 2313737, 2323112.





● అహింస, మైత్రి, కరుణ, శాంతిని

ప్రబోధించిన బుద్ధుడు!

భోగ భాగ్యాలను, రాచరిక వ్యవస్థను త్యజించి ప్రజలను చైతన్య పరచేందుకు నడుం బిగించిన ధర్మప్రవర్తకుడు, విశ్వచైతన్య ప్రసిద్ధుడు బుద్ధుడు. ప్రపంచంలోని దు:ఖాన్ని, బాధలను పోగొట్టి అందరిలో సమానత్వాన్ని, శాంతిని ప్రబోధించిన శాంతిమూర్తి. కాల్పనిక, పౌరాణిక వ్యక్తిగాకాక సామాన్య మానవునిగా, మానవత్వం మూర్తీభవించిన వ్యక్తిగా తత్వాన్ని ప్రబోధించి చైతన్యాన్ని రగిలించేందుకు కృషి చేసిన మహాత్ముడు. బుద్ధునిగా పేరుగాంచిన ఆయన అసలు పేరు సిద్ధార్థుడు. కపిలవస్తు పట్టణాన్ని రాజధానిగా చేసుకొని పాలిస్తున్న శాక్యవంశపు రాజైన శుద్ధోదనుడు, రాణి మాయ దేవీల పుత్రుడే ఈ సిద్ధార్థుడు. చిన్న తనంలోనే తల్లి మరణించడంతో పిన తల్లి ప్రజాపతి గౌతమి వద్ద పెరిగాడు. అందుకే అతనికి గౌతముడని పేరొచ్చిందని చెప్తారు. వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడే బుద్ధుడు జన్మించాడు. ఆ పౌర్ణమి రోజునే గయలో బోధి వృక్షం క్రింద జ్ఞానోదయం అయిందని చెప్తారు. అలాగే తన 80వ ఏట వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడే నిర్యాణం చెందాడు. బుద్ధునికి వైశాఖ శుద్ధ పౌర్ణమికి విడదీయరాని సంబంధం వుంది కాబట్టే ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడు తథాగతుణ్ని స్మరిస్తూ ఉత్సవాలు జరుపుతారు.

బుద్ధుడ్ని విష్ణుమూర్తి ఎత్తిన అవతారాలలో ఒకటిగా భావించినా, ఆయన మాత్రం తాను దేవుణ్ని కాదని మానవుడినేనని ప్రకటించాడు. దైవాన్ని అంగీకరించక వేదాలను ధిక్కరించిన బుద్ధుడు అహింస, మైత్రి, కరుణ, శాంతిని ప్రబోధిస్తూ జంతు బలులు, కర్మకాండలను నిరసించాడు. చిన్ననాటి నుంచి సాటివారి పట్ల ప్రేమ, దయ కలిగి వుండే సిద్ధార్థుడు యశోధరతో వివాహం అయి, రాహుల్ అనే బాలుడికి జన్మనిచ్చిన తర్వాత ప్రాపంచిక సుఖాలపై విరక్తి చెంది భార్య బిడ్డలు, రాజ్యాన్ని వదలి దేశాటనకు బయలుదేరాడు. సత్యాన్వేషణ చేస్తూ వివిధ ప్రాంతాలను తిరిగిన ఆయన చివరకు గయ వద్ద ఒక రాగి చెట్టు వద్ద ధ్యానంలో కూర్చొని వుండగా జ్ఞానోదయం అయింది. ఆనాటి నుంచి సిద్ధార్థుడు గౌతమ బుద్ధుడుగా మారి సహజంగా మనుషులకు వచ్చే వివిధ మాలిన్యాలను వంట బట్టించుకోకుండా రాగద్వేషాలను జయించాడు. ధ్యాన మార్గాన్ని అనుసరించాలని, కోరికలను త్యజించాలని బోధించాడు. సమ్యక్ దృష్టి, సమ్యక్ సంకల్ప, సమ్యక్ వాక్, సమ్యక్ వ్యాయమ, సమ్యక్ స్మృతి, సమ్యక్ సమాధి అనే అష్టాంగ సూత్రాలను నిర్వచించాడు. వీటిని ఆచరించడం ద్వారా మానవులు స్వార్థాన్ని, కోరికలను వీడి మోక్షం పొందుతారని ప్రబోధించాడు. కాలక్రమేణా బౌద్ధధర్మం కాస్త బౌద్ధ మతంగా విశ్వవ్యాప్తం చెందింది.

మాడరన్ విద్యాబోధనలో మేటి మాడరన్ స్కూల్!



తమ పిల్లల అభివృద్ధికి విద్య అవసరమని తల్లిదండ్రుల నమ్మకం. మంచి స్కూలును ఎంచుకొని పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలని, పట్టుదలతో ప్రతి స్కూలును గమనించి బాగున్న స్కూలులోనే తమ పిల్లలను చేర్పిస్తారు. ఇటువంటి తల్లిదండ్రుల ఆలోచనలకు ఏ మాత్రం తగ్గకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను చెబుతున్న మంచి స్కూలు నెల్లూరు సరస్వతీనగర్‌లోని మాడరన్ స్కూల్‌గా చెప్పవచ్చు. 1980లో స్కూల్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు పదవ తరగతి పరీక్షలలో క్రమం తప్పకుండా నూరు శాతం ఫలితాలు, 1992లో ఎస్ఎస్సి పరీక్షలలో జిల్లాలోనే మొదటి స్థానం, 1994 ఎస్ఎస్సి పరీక్షలలో రాష్ట్రంలోనే మూడవ స్థానం, ప్రతి సంవత్సరం 85 శాతం మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం ఇలా ఒకటేమిటి చెప్పుకొంటూపోతే అంతే లేదు. పబ్లిసిటీకి దూరం, సింప్లిసిటీకి నిలువెత్తు నిదర్శనం మాడరన్ స్కూల్. దక్షిణ భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఇండియన్ రెడ్‌క్రాస్ ద్వారా భారత ప్రభుత్వ ప్రతినిధిగా, 13దేశాల ప్రతినిధులకు నాయకురాలిగా జపాన్ రాజుకు మొమెరాండం సమర్పించిన ఘనత మాడరన్ స్కూల్ విద్యార్థిని సుప్రియకే దక్కింది. ప్రపంచ అగ్రశేణి బిల్‌గేట్స్ మైక్రోసాఫ్ట్ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా విచ్చేసిన 77మంది అభ్యర్థులలో సెలక్ట్ కాబడిన ఏకైక అభ్యర్థి ప్రశాంత్ మాడరన్ స్కూల్ విద్యార్థే.

ఇండియా టుడే సర్వేలో అగ్రగామి!

ఇండియా టుడే పత్రిక రాష్ట్రస్థాయి కొత్త తరహా పాఠశాలల సర్వేలో ఎన్నికైన 20 స్కూళ్లలో అగ్రగామిగా నిలచిన ఘనత మాడరన్ స్కూల్‌కే దక్కుతుంది. ఈ సందర్భంగా మాడరన్ స్కూల్ కరస్పాండెంట్ విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించేందుకు విద్యార్థికి అనువైన వాతావరణం, అధునాతన టెక్నాలజీతో ఎప్పటికప్పుడు మార్పులకు అనుగుణంగా విద్యా బోధన వల్లే తమ స్కూలు ఇంత ప్రగతిని సాధించిందని, ఇక్కడ చదివిన విద్యార్థినీ విద్యార్థులు దేశ విదేశాలలో మంచి ఉద్యోగాలు, అత్యున్నత పదవులు పొందడం గర్వంగా వుందన్నారు. పేరుకు తగ్గట్లు మాడరన్ విద్యను అందిస్తున్నప్పటికి సాధారణ ఫీజులతో మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోనే వున్నామని, 2011 – 2012 లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించామని తెలిపారు.

నూటికి నూరుశాతం ఫలితాలు!

2012–2013 సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా పరీక్షకు హాజరైన 37 మంది విద్యార్థులలో 27 మందికి మ్యాథ్స్‌లో ఏ1 గ్రేడు, 26 మందికి సైన్సులో ఏ1 గ్రేడు లభించిందన్నారు. విద్యార్థులకు అనువైన వాతావరణం, మంచి విద్య, అందుబాటులో అన్ని సౌకర్యాలు, పచ్చని చెట్లు, మంచి గాలి, ఆట స్థలం ఇవన్నీ మంచి ఫలితాలు వచ్చేందుకు దోహదపడ్డాయన్నారు.

ఆధ్యాత్మిక సేవలోనూ ముందంజ



మాడరన్ స్కూల్ కరస్పాండెంట్ విజయకుమార్‌రెడ్డి దైవ చింతన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం సలహా మండలి సభ్యులుగా గత నాలుగేళ్ల నుంచి వున్నారు. నెల్లూరు మినీబైపాస్ రోడ్డులో అన్నమయ్య విగ్రహ ప్రతిష్టాపనలో విజయకుమార్‌రెడ్డి కృషి ఎన్నదగినది. టిటిడి అంగీకారంతో అందరి సహకారంతో అన్నమయ్య విగ్రహాన్ని కూడలిలో అందంగా ఏర్పాటుచేసి, అన్నమయ్య సర్కిల్‌గా నామకరణం చేసిన ఘనత ఆయనదే.


అలాగే ప్రతి నెలా శ్రవణా నక్షత్రం రోజున నెల్లూరు టిటిడి కళ్యాణ మండపంలో శ్రీవారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహిస్తూ నెల్లూరు భక్తుల మన్ననలను పొందాడు. విద్యార్థి స్థాయిలోనే దైవభక్తి కలిగి వుండాలన్న తలంపుతో జిల్లాలోని వివిధ పాఠశాలలో శ్రీవారి కళ్యాణాలను జరిపిస్తున్నాడు. నెల్లూరు టిటిడిలో స్వామివారి పంచలోహ విగ్రహాలను వుంచే విధంగా టిటిడి వారిని అభ్యర్థించి అనుమతి పొందారు.

శ్రీవారి ప్రసాదం లడ్డూలను ప్రతి నెల 2వ శనివారం నెల్లూరు టిటిడి కళ్యాణ మండపంలో నెల్లూరు ప్రజలకు అందించడంలో విజయ్‌కుమార్‌రెడ్డి కృషి ఎనలేనిది.

ఎంసెట్ చరిత్రలో 'ఆల్‌టైమ్ రికార్డ్'

ఇంజినీరింగ్‌లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు

శ్రీచైతన్య నారాయణ కే



ఇంజినీరింగ్‌లో 10 లోపు 10 ర్యాంకులు



ఇంజినీరింగ్‌లో 100 లోపు ర్యాంకులు



EyeAds

శ్రీచైతన్య నారాయణ ఇంజినీరింగ్ ర్యాంకుల విశ్లేషణ

	సాధించిన ర్యాంకులు	ర్యాంకుల %
మొదటి 10 లోపు	10	100%
20 లోపు	20	100%
50 లోపు	47	94%
100 లోపు	94	94%

ఇంజినీరింగ్‌లో 100 లోపు **94** ర్యాంకులు

స్టేట్ ర్యాంకులు	శ్రీచైతన్య నారాయణ సాధించిన ర్యాంకులు
500 లోపు	432
1000 లోపు	844
10000 లోపు	7009

శ్రీచైతన్య నారాయణ విద్యాసంస్థలు

చైనా బ్యాచ్ CO IPL ప్రోగ్రామ్ అడ్మిషన్లకై సంప్రదించండి :

సైఫాబాద్, కాపూరి హిల్స్-హైదరాబాద్	మయూరి భవన్, విజయవాడ	వేదవ్యాస్ - వైజాగ్	వేదవ్యాస్ - తిరుపతి	వేదవ్యాస్ - నెల్లూరు
9247088401, 9248080813	9246495924	9290635183	9908638027	9912343803

నారాయణ శ్రీచైతన్య (చైనా) బ్యాచ్‌లో అడ్మిషన్లు కోరువారు వివిధ ప్రదేశములలోని చైనా బ్యాచ్ క్యాంపస్‌లనుడైరెక్టుగా సంప్రదించి మాత్రమే అడ్మిషన్లు తీసుకొనవలెను. మరెక్కడైనా తీసుకున్న అడ్మిషన్లు పరిగణలోకి తీసుకొనబడవు.

* పై ఫలితాలన్నీ శ్రీచైతన్య, నారాయణ, శ్రీ శర్మాణి ఎడ్యుకేషనల్ సొసైటీల సౌజన్యంతో ప్రకటించినవి.



మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

గ్రహసంచారం మిశ్రమంగా వుండడం చేత చేస్తున్న పనులు నిదానంగా సాగుతాయి. స్థిరాస్తుల విషయంలో ఆలోచనలు సాగుతాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోని వారికి శ్రమలు, ఒత్తిడులున్నా చాకచక్యంగా వ్యవహరిస్తారు. సంతాన సౌభాగ్యములకై శుభములు నిర్వహిస్తారు. నిరుద్యోగులకు కలసి వచ్చే కాలం. శ్రమకు తగిన ఫలితముంటుంది. విద్యార్థులకు అధిక శ్రమ, పట్టుదల వుండాలి.



వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

తలపెట్టిన కార్యాలలో ఆటంకాలు, ఇతరులతో వాదప్రతివాదాలు, తొందరపాటు తనం, అధిక ప్రసంగం వల్ల ఇతరులతో విరోదాలు. అధిక ప్రయాణాల వల్ల శరీర అలసట, త్రిప్పట, కార్యభంగం. వృత్తి, వ్యాపారాలలోని వారికి ఆర్థికంగా ఆశాజనకంగా వుంటుంది. శుభ కార్యాల నిమిత్తం నూతన వస్తు, వస్త్ర, అలంకార ప్రాప్తి. విద్యార్థులకు దూర ప్రయాణాలందు అనుకూలత.



మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

గ్రహబలం ప్రతికూలంగా సాగడం వల్ల కుటుంబ వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. సంతానం వల్ల తరచూ సమస్యలెదురౌతాయి. వృత్తి, వ్యాపారాలలో ఆర్థిక వ్యవహారాలు పర్యాలేదనిపిస్తాయి. నూతన వ్యాపారాలు చేపట్టకుండడం మంచిది. విద్యార్థులు కళాశాల ప్రవేశాలకు రెండు, మూడు విధాలుగా యత్నించుట మేలు. ఉద్యోగులకు స్థానచలనమార్పులు, ఉన్నతాధికారులతో మాటపడడం వుంటుంది.



కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ వారం కూడా గ్రహసంచారం వ్యతిరేకం. వృత్తి, వ్యాపారాలలో రాణింపు తక్కువ. పితృమాతృ వంశాల సూతకాలు, ప్రయాణాలందు కష్టాలు, శారీరక శ్రమ, బంధుమిత్రులతో విరోధాలు, సంతాన విషయంలో విచారం. ఆదాయ లేమి, ఆటుపోట్లు కలుగుట, నిరాశ, నిస్పృహల వంటి పరిణామాలు గోచరిస్తున్నాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోని వారు అవినీతి పనులకు దూరంగా వుండాలి.



సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

చేస్తున్న పనులు అనుకూలించడమేగాక అన్ని వర్గాల వారికి ఆర్థికాదాయంలో మంచి మార్పులు. మిత్రుల సహాయంతో నూతన బంధుత్వం ఏర్పడడం, విద్యార్థులకు విజయంతోపాటు నూతన చదువులలో ప్రవేశాలు. వ్యవసాయదారులకు ఆర్థిక లోటు తీరుతుంది. కళా, క్రీడాకారులు కొన్ని వ్యవహారాలలో ముందంజ వేస్తారు. రాజకీయులు కార్యసిద్ధికి ప్రయత్నిస్తే లాభాలుంటాయి.



కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

ఈ రాశి వారికి గ్రహానుకూలతలు తక్కువగా వుండుటచే ఖర్చులు అధికంగా వుంటాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగ వ్యవహారాలు చురుకుగా సాగవు. అన్ని రంగాల ఉద్యోగులకు పరీక్షా కాలం అన్నట్లుంటుంది. ఎంత ప్రయత్నించినా పై అధికారుల మన్ననలు పొందలేరు. అన్నింటా అనూహ్య కలహాలతో మనస్తాపం. కుటుంబ వ్యవహారాలు లేదా చిక్కులకు పరిష్కారాన్వేషణ చేయడం మంచిది.

వారఫలాలు

తేది 8-6-2013 నుండి 14-6-2013 వరకు మేషంలో కేతువు; వృషభంలో రవి, కుజులు; మిథునంలో గురు, శుక్ర, బుధులు; తులలో శని, రాహువులు; వృషభ, మిథున, కర్కాటకాలలో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

8తేది వటసావిత్రి వ్రతం.
మృగశిర కార్తె.
10తేది బుద్ధ జయంతి.

శుభ ముహూర్తాలు

8తేది నుండి గురుమూఢమి. కావున జూలై 8తేది వరకు శుభముహూర్తాలు లేవు. సీమంత, అన్నప్రాసనాది సామాన్య వ్యవహారాలకు శుభ ముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు
వైశాఖ బహుళ

8	శని	అమావాస్య	రా	09.24 గం.ల.వ
		జ్యేష్ఠ శుద్ధ		
9	ఆది	పాడ్యమి	రా	11.54 గం.ల.వ
10	సోమ	విదియ	రా	02.22 గం.ల.వ
11	మంగళ	తదియ	తె	04.45 గం.ల.వ
12	బుధ	చవితి		పూర్తిగా
13	గురు	చవితి	ఉ	06.58 గం.ల.వ
14	శుక్ర	పంచమి	ప	08.41 గం.ల.వ

అక్కరాజు బాలసుబ్రహ్మణ్యం
7/34, దొడ్ల సుబ్బారెడ్డి నగర్, నవలాకులతోట, నెల్లూరు – 2. సెల్: 95819 76599.



తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

తలపెట్టిన పనులు చురుకుగా సాగవు. విందుల, వినోదాలకు ప్రాధాన్యతలిస్తారు. దేవాలయ, పుణ్యక్షేత్ర సందర్శనలుంటాయి. విద్యార్థులు మంచి ఫలితాలు పొంది, కళాశాల ప్రవేశాలు సుగమం చేసుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో శ్రమతోనైనా చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో బదలీలు, సమస్యలు తీవ్రంగా వుంటాయి. ఆర్థిక సామాన్య అనుకూలతలుంటాయి.



వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

గ్రహ సంచారం ప్రతికూలంగా వుండడం వల్ల వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో భంగపాటు తనముండి, ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్య సూచనలున్నాయి. కుటుంబ వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం. వ్యవసాయదారులకు మనోభీతి, కళా, క్రీడాకారులకు ఆగిన పనులు పూర్తగుట, రాజకీయులకు అత్యవసర ప్రయాణాలు, అనితర సాధ్యమైన పనులు సుసాధ్యమగుట, మనోనిబ్బరం, ఆత్మస్థైర్యం అవసరం.



ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

చేపట్టిన పనులు క్రమంగా పూర్తి చేస్తారు. దేవాలయ సందర్శన, తీర్థయాత్రలకు అనుకూలం. నూతనంగా వ్యాపార తలంపు కలవారికి అన్ని విధాల అనుకూలతలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారానుకూలతలకు సహకరించే వారి సంఖ్య పెరగగలదు. కుటుంబ వ్యవహారాలు, గృహనిర్మాణాది, ప్రభుత్వపరమైన పనులు సిద్ధిస్తాయి. విద్యార్థులకు తమ విద్యానుకూలతలకు మనోధైర్యం క్రమంగా పెరుగుతుంది.



మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

ఇంటాబయట అనవసర ఖర్చులు, ఇతరులకై ఇంటి వ్యవహారాలలో కలహాలు వచ్చే అవకాశం వుంది. ఆగిన, మీరాశించిన పనులు పూర్తవుతాయి. ఋణ ప్రయత్నాలుంటాయి. కొన్ని విషయాలలో తొందరపాటు నిర్ణయాలు పనికిరావు. విద్యార్థులకు పై చదువులకై ఏర్పడిన సమస్యలు, చికాకులు తొలగి జయం కలుగుతుంది. రాజకీయులకు పై, క్రింది వర్గాలతో సంబంధ బాంధవ్యాలు బలపడతాయి.



కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

గురు గ్రహ మార్పులచే తలపెట్టిన కార్యాలందు విజయం. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఇంట్లో చేసే శుభకార్య యత్నాలు ఫలిస్తాయి. భూ, గృహ, వాహనాలందు అనుకూలతలు సిద్ధిస్తాయి. మనోధైర్యం పెరుగుతుంది. శుభకార్యాలలో బంధుమిత్రుల సమాగమం. సంతాన విద్యా, వివాహ విషయాలందు శుభాలుంటాయి. వ్యవసాయదారులకు ముందు చూపు చాలా అవసరం.



మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

చేసే పనులలో ఆటంకాలు, అనుకూలురులతో విభేదించి దుస్సావాసములు చేస్తారు. మొండిగా వ్యవహరించి కష్టనష్టాలు కొని తెచ్చుకొంటారు. ఋణ విషయాలలో చెల్లింపులలో వాయిదా వల్ల సమయ దుర్వినియోగం చేసుకొంటారు. తల్లితండ్రుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలవసరం. నిరుద్యోగులు స్వయం కృషికి ప్రాధాన్యత ఇచ్చుట మేలు. వ్యవసాయదారులకు ధన లబ్ధి.

వధూవరులకు తారా, లగ్న ఫలితాల బలం చూస్తే చాలు!

సి.మైథిలి *కర్నూలు*

** వివాహ విషయాలలో 24 ప్రకరణాల్ని చూడాలంటున్నారు సిద్ధాంతి. ముఖ్యమైన సూచన లివ్వండి.*

అట్లాంటి అవసరం లేదని చెప్పండి. వధూవరులిద్దరివీ వ్యతిరేక, వేధో నక్షత్రాలు కాకుంటే చాలు. తారా, లగ్న ఫలితాలలో బలం ఉండేలా చూస్తే మంచిది.

పి.ఉమాభారతి *సికింద్రాబాద్*

** అదృష్ట, దురదృష్టాలను మన ఆధీనంలో వుంచుకోవచ్చా?*

వాస్తు, జ్యోతిష దోషాలకు ప్రత్యామ్నాయాలు చేసుకొని, హృదయాన్ని నిర్మలంగా వుంచుకొని భగవంతుని పట్ల విశ్వాసం కలిగి వున్నట్లయితే మీరు చెప్పింది జరుగుతుంది.

షేక్ కరీమున్నీసా *నెల్లూరు*

** ఏదో ఒక సమస్య నిత్యం పీడిస్తూనే వుంటుంది. పరిష్కారం చెప్పండి?*

వాస్తు, జ్యోతిష శాస్త్ర దోషాలున్నప్పుడు ఇలా జరుగుతూ వుంటాయి. నిర్ణయించబడిన యంత్రాన్ని పూజ గదిలో ప్రతిష్టించుకోండి.

సి.కుముద్‌బెన్‌జోషి *చెన్నై*

** అనారోగ్యాలు, మరణాలు, గొడవలు మా ఉమ్మడి కుటుంబంలో సామాన్యమై పోయాయి.*

అపార్ట్‌మెంట్ ఫ్లాట్లలో దిక్కులు పెరగడం, తరగడం విస్తృతంగా వుంది. ఆగ్నేయం పడగ్గది. ఈశాన్యం బెడ్‌రూంని వెంటనే వంట గదిగానూ, దేవుడి గదిగానూ మార్చండి. యంత్ర ప్రతిష్ట మీ సమస్యకు పరిష్కారాన్ని సూచిస్తుంది.

సి.సుభద్ర *గూడూరు*

** 'స్మశానవేధ' అంటే ఏమిటి?*

స్మశానానికి ఏ వైపున కూడా ఒక మైలు దూరం వరకూ గృహాలు వుండకూడదు. అక్కడి పొగ గృహాలపై ప్రవహించరాదు. ఇందువల్ల మానసిక, శారీరక అనారోగ్యాలకు గురౌతారు. దీన్నే స్మశాన వేధ అంటారు.

సి.ఉమ *విజయవాడ*

** భార్యాభర్తల గొడవలకు విరుగుడు లేదా?*

ఒకరినొకరు అర్థం చేసుకోవడం, అహాన్ని విడవడం చేస్తే జీవితం స్వర్గతుల్యమవుతుంది. శాస్త్రం ప్రకారం నవరత్నాలూ, యంత్రాలు ఎలాగూ వుండనే వున్నాయి కదా?

డి.సీతాచరిత *దిల్‌సుఖ్‌నగర్*

** పిల్లలలో చదువు పట్ల ఏకాగ్రత లేదు. ప్లాను పంపిస్తున్నాను.*

వంట గది సర్వీస్ స్థలంలోని తులసి కుండీని వెంటనే ఈశాన్యం బాల్కనీలోకి మార్చండి. పిల్లలు తూర్పు ఉత్తరాల్ని చూస్తూ చదువుకొనేలా వారి బెంచీలను ఏర్పాటు చేయండి. నేను వేరు ఉత్తరంలో సూచించిన విధంగా ఉంగరాలు ధరింప జేయండి.

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

ఎం.ప్రభాకర్ *చిత్తూరు*

** ప్రతి పనికీ అమ్మ అడ్డుపడుతున్నది. ఏం చేయాలి?*

ఆమె సాంప్రదాయవాది. మెల్లగా నచ్చ చెప్పండి. రోజులో రాహుకాలాలు మాత్రమే పాటించాలి. మంగళ, శుక్రవారాలు మనం కల్పించుకొన్నవే. పనులకు అవి ఆటంకాలు కాదు.

పి.మల్లుదొరై *చెన్నై*

** ఈశాన్యం లోపించిన ఎస్టేట్‌లో పరిష్కారం ఏమిటి?*

దక్షిణం రోడ్డు గనుక మీరు ఆగ్నేయంలో 'శివాలయ' నిర్మాణం చేయండి. ఈశాన్య లోపం వల్ల కలిగే విపరీత నష్టాలు పరిష్కరింపబడతాయి.

పి.శారద *విజయవాడ*

** బాడుగ యిల్లు. దక్షిణం వీధి, తూర్పు, పడమరల ప్లాట్లున్నాయి. అనారోగ్య సమస్యలున్నాయి.*

స్వంత, బాడుగ ఇళ్లేదైనా వాస్తు దోషాలున్న ప్పుడుప్రభావాలు కూడా వుంటాయి. దక్షిణ స్థానాధిపతి యముడు. ఇళ్లెట్లా కట్టినా రాజవీధి వైపు దోషాలున్నప్పుడు ఆ దిక్ప్రభావాలే మనల్ని పీడిస్తాయి.

డి.విజయ్ *సికింద్రాబాద్*

** జీవితంలో స్థిరపడటం జరగడం లేదు. ఎప్పుడూ ఏదో ఒక సమస్య.*

వాస్తు, జ్యోతిషాల ప్రకారం దోషాలు లేకుండా చూసుకొని ప్రణాళికతో శ్రమించి పనిచేయండి. విజయం మీ దరిదాపుల్లోనే వుంటుంది. యంత్ర ప్రతిష్ట మంచిదే. ఒక స్పష్టమైన 'నమ్మకం' కూడా.

నెల్లూరు మునిసిపల్ వార్డు హద్దులివీ!

నెల్లూరు కార్పొరేషన్‌లో గతంలో 50 డివిజన్లుండేవి. 15 శివారు గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయడంతో వీటి సంఖ్య 54కు పెరిగింది. ఏ డివిజన్‌లో ఏ ప్రాంతాలున్నాయన్న వివరం పాఠకుల సౌకర్యార్థం దిగువనిస్తున్నాం. చదవండి...

1వ డివిజన్: కోడూరుపాడు, నారాయణరెడ్డిపేట, నవలాకుల తోట, మైపాడు రోడ్డు ఉత్తరం.

2వ డివిజన్: గుడిపల్లిపాడు, అల్లీపురం, మగరాల దిబ్బ, డొంకరోడ్డు, నాల్గవ మైలు.

3వ డివిజన్: వెంకటేశ్వరపురం స్కూల్ ఏరియా, జనార్దనరెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ.

4వ డివిజన్: బర్మాషెల్ గుంట, అహ్మద్‌నగర్, బోడిగాడితోట, సత్యనారాయణ పురం, వైకుంఠపురం, శ్రీనివాసనగర్, మైపాడు రోడ్డు, జాఫర్ సాహెబ్ నగర్.

5వ డివిజన్: శ్రీనివాసనగర్, శ్రీరామ్‌నగర్, కిసాన్ నగర్, జాకీర్ హుస్సేన్ నగర్ పాత కాలనీ, మధురానగర్, మైపాడురోడ్డు, జాఫర్ సాహెబ్ కాల్వ, రాజీవ్‌గాంధీ కాలనీ.

6వ డివిజన్: సింహపురి కాలనీ, కిసాన్‌నగర్ స్కూల్ ఏరియా, వేణుగోపాల్‌నగర్, సోప్ ఫ్యాక్టరీ, పైప్స్ ఫ్యాక్టరీ, దీనదయాళ్‌నగర్, నవ లాకుల గార్డెన్, సాదావారి పాళెం, జాఫర్ సాహెబ్ కాల్వ, మైపాడురోడ్డు, పెద్దవెంగళ రెడ్డి నగర్, ప్రశాంతినగర్.

7వ డివిజన్: బంగ్లాతోట, రామకృష్ణానగర్, యన మలవారిపాళెం, కుసుమహరిజనవాడ, నరు కూరు రోడ్డు, పుల్లమ్మసత్రం, నవాబుపేట, నజీర్‌తోట, ఎఫ్‌సిఐ కాలనీ, షిర్డిసాయినగర్ విస్తరణ ప్రాంతం, రాయపుపాళెంరోడ్డు.

8వ డివిజన్: అల్లీపురం, రాజుపాళెం, పెద్దచెరు కూరు, చింతారెడ్డిపాళెం, వావిలేటిపాడు, ధన లక్ష్మీ పురం, మైపాడురోడ్డు, నరుకూరు రోడ్డు, కృష్ణపట్నం రోడ్డు.

9వ డివిజన్: సరస్వతీనగర్, రాయపుపాళెం, ఎన్‌టిఆర్ నగర్, చెరుకుతోట, పల్లిపాళెం, రాజుపాళెంరోడ్డు, నరుకూరురోడ్డు, పెద్దచెరు కూరు గ్రామం, ఆర్‌కెనగర్ లేఅవుట్.

10వ డివిజన్: ఉస్మాన్‌సాహెబ్ పేట, వంశీ వీధి, చింతారెడ్డిపాళెం డొంకరోడ్డు, రామ్‌నగర్, సర స్వతీనగర్, గిరిజనకాలనీ, ఎస్‌బిఎస్ కళ్యాణ మండపం, ఎస్.ఎల్.ఎస్.స్వామినగర్, రామ చంద్రాపురం, అరుంధతిపాళెం.

11వ డివిజన్: రేబాల వారి వీధి, నరుకూరు రోడ్డు, సిఆర్‌పిడొంక, లక్ష్మీనగర్, శ్రీరంగరాజపురం, ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్, అరుంధతిపాళెం, కామాటి హరిజనవాడ, రామచంద్రాపురం, పోలీస్ క్వార్టర్స్, గాంధీ వీధి, బుజ్జమ్మతోట, ముకుందా పురం, రాయపుహరిజనవాడ రోడ్డు, ఆర్‌కె. నగర్.

12వ డివిజన్: ఉడ్‌హౌస్ సంఘం, శెట్టిగుంట రోడ్డు, నరుకూరు రోడ్డు, రైల్వే క్వార్టర్స్, శివాజీనగర్, పప్పులవీధి, సాలివీధి, కుమ్మరి వీధి, అరుణాచలం వీధి, వాకర్స్ కాలనీ, హరిజనపాళెం.

13వ డివిజన్: వెంగమాంబ వీధి, నాగేంద్రనగర్, శెట్టిగుంటరోడ్డు, చాకలివీధి, భాస్కర్ రం గయ్య వీధి, కొత్తపేట, లింగబలిజ వీధి, నవాబుపేట, లక్ష్మీపురం, అరుణాచలం వీధి, నరుకూరురోడ్డు.

14వ డివిజన్: చింతారెడ్డిపాళెం రోడ్డు, బాజితోట, రామ్‌నగర్, మసీదు సెంటర్, అన్నపూర్ణ అపార్ట్ మెంట్, సర్వేపల్లి కాలువ కట్ట, చీపురుకట్ట పాళెం, సిపిఎం ఆఫీసు, స్వామిదాస్ కాన్వెంట్, బాలాజీనగర్, ఆంధ్రాబ్యాంక్, లక్ష్మీనగర్, బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫీసు, బాలాజీ విద్యామందిర్ ప్రాంతం, ఏవికె లేఅవుట్.

15వ డివిజన్: ఏసి విగ్రహం, ఏసి నగర్, మావిళ్ల సంజీవయ్య స్కూల్, ఏసి నగర్ మున్సిపల్ క్వార్టర్స్, 6వ నగర పోలీసు స్టేషన్, ఏసియస్ కాలనీ, పుట్ట వీధి, పద్మావతి నగర్, శ్రీనగర్, వేపదొరువు, ఎస్‌విజిఎస్ కాలనీ, బైపాసు రోడ్డు, సబ్ రిజిస్ట్రర్ ఆఫీసు, గ్రౌండ్ వాటర్.

16వ డివిజన్: ఆదిత్యనగర్, లక్ష్మీనగర్, స్వామిదాస్ కాన్వెంట్ ఏరియా, పులిమినగర్, బాలాజీ నగర్, గీతాంజలి స్కూల్, రాంజీనగర్, గుర్రాలమడుగు సంఘం, జగదీష్‌నగర్, చింతారెడ్డిపాళెం రోడ్డు, ఏవికె లేఅవుట్, చెప్పుల ఫ్యాక్టరీ ఏరియా, 200 చదరపు అడు గుల బైపాస్‌రోడ్డు.

17వ డివిజన్: బాలాజీనగర్, ప్రగతి స్కూల్, పొన్నూరువారి లేఅవుట్, బైపాస్‌రోడ్డు, చింతా రెడ్డిపాళెం రోడ్డు, పద్మావతి గ్రీన్‌సిటీ, యలమ వారి దిన్నె, రాజీవ్‌గాంధీ కాలనీ, బలిజపాళెం, పాతమిట్టపాళెం, కొమ్మివారికండ్రిగ.

18వ డివిజన్: చిలకల సంఘం, తుమ్మలశెట్టి సం ఘం, చింతారెడ్డివారి పాళెం రోడ్డు, చిల్డ్రన్స్ పార్కు, కృష్ణపట్నం రోడ్డు, ప్రభాకర్‌రెడ్డి లే అవుట్, సాయిబాబా టెంపుల్, అపోలో హాస్పి టల్, సూర్యానగర్, శ్రీనివాసనగర్, తుమ్మల సుబ్బారెడ్డి లేఅవుట్, బలరామ్‌నగర్, ఆకు తోట హరిజనవాడ, కొత్తమిట్టపాళెం, యుకో నగర్, పార్థసారథి లేఅవుట్, వాషింగ్టన్ లే అవుట్, ఆనం వెంకటరెడ్డి నగర్, నారాయణ కాలేజి, హరనాథపురం 4వ వీధి, కృష్ణపట్నం రోడ్డు.

19వ డివిజన్: హరనాథపురం, సర్వేపల్లి కాలువ కట్ట, ఆనం వెంకటరెడ్డి కాలనీ, మినీ బైపాసు రోడ్డు, గోమతి నగర్, శ్రీనగర్ కాలనీ, కొం డాయపాళెం డొంక రోడ్డు, ఇస్కాన్‌సిటీ, కెఐఆర్ లేఅవుట్, కొండాయపాళెం, బైపాస్‌రోడ్డు, కను పర్తిపాడు రోడ్డు.

20వ డివిజన్: ఆత్మకూరు బస్టాండ్, జేమ్స్‌గార్డెన్, వెంకట్రామ పురం, శ్రీనివాసఆగ్రహారం, రామ్మూర్తినగర్, కర్ణాలమిట్ట, ఉయ్యాల కాలువ, మల్లపకాలువ, కృష్ణపట్నం రోడ్డు, విఆర్‌కాలేజి, పొగతోట, కాశిఖేల అగ్రహారం, కస్తూరిదేవినగర్, గాంధీనగర్, మూడుహాళ్ల రోడ్డు, శంకరాగ్రహారం.

21వ డివిజన్: రామలింగాపురం, ముత్యాలపాళెం, అరవిందనగర్ విస్తరణ ప్రాంతం, శ్రీహరి నగర్, పిసిరెడ్డి లేఅవుట్, అరవిందనగర్, జూబ్లీ హాస్పిటల్, కృష్ణాపట్నం రోడ్డు, సోమ శేఖరపురం, దండాయుధపురం, నెహ్రూ విగ్ర హం రోడ్డు, ట్రంకురోడ్డు, ఏసి కూరగాయల మార్కెట్, వహాబ్‌పేట, సిఏఎం హైస్కూల్ రోడ్డు, రామిరెడ్డికాలువ, నెహ్రూ బొమ్మ.

22వ డివిజన్: అరవిందనగర్, శోధన్‌నగర్, ఏపిఎస్ ఆర్‌టిసి, మాగుంట లేఅవుట్, టెక్మేమిట్ట, బైరాగి మఠం, గిలకబావి సంఘం, మినీ బైపాస్, కొండాయపాళెం డొంక 66 అడుగుల రోడ్డు, ఇండేన్ గ్యాస్ గోడౌన్, కస్తూరిదేవి స్కూల్, పోలీసు ఆఫీసు రోడ్డు, పొదలకూరు రోడ్డు, శాంతినగర్, బట్వాడిపాళెం, సింధూర నర్సింగ్ హోమ్, అరబ్బీ కాలేజ్, నూనె మల్లికార్జున లే అవుట్, ఇరిగేషన్ కాలువ (ఫత్తేఖాన్‌పేట).

23వ డివిజన్: మాగుంట లేఅవుట్, రవీంద్రనగర్, మినీబైపాస్, ఉమ్మారెడ్డిగుంట, టీచర్స్ కాలనీ, ఎన్‌జిఓ కాలనీ, వనంతోపు, స్నేహానగర్, స్టీల్ ఫ్యాక్టరీ, నక్కలగుంట, ఆనంద్‌నగర్, కొండాయ పాళెంరోడ్డు, గెజిటెడ్ ఆఫీసర్స్ లేఅవుట్, దిలీప్‌నగర్, ఓల్డేజ్ హోమ్, ఓడి ఆర్‌ఫాన్జ్.

24వ డివిజన్: కొండాయపాళెం గేట్, ఉమ్మారెడ్డి గుంట, ఎన్‌జిఓ కాలనీ, టీచర్స్ కాలనీ, మినీ బైపాస్‌రోడ్డు, మధర్ థెరీస్సా హోమ్, న్యూ ఎస్‌బిఐ కాలనీ, సంఘమిత్ర స్కూల్ ఏరియా, షార్ లేఅవుట్, కొండాయపాళెం బిటిరోడ్డు.

25వ డివిజన్: భక్తవత్సలనగర్ మెయిన్ రోడ్డు స్కూల్ ఏరియా, భాస్కర్ లేఅవుట్, స్టీల్ ఫ్యాక్టరీ ఏరియా, స్నేహానగర్, భక్తవత్సలనగర్ డి–బ్లాక్, ఆర్‌టిఓ ఆఫీసు, రాజుకాంప్లెక్స్, బ్యాంక్ కాలనీ, ఎల్‌ఐసి కాలనీ, అనగుంట, జయనగర్, జనశక్తినగర్, పాతవేదాయపాళెం, జెఎల్.నారాయణ లేఅవుట్, అరుంధతీ పాళెం, సప్తగిరి కాలనీ, కళ్యాణ్‌నగర్, సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నగర్.

26వ డివిజన్: పడారుపల్లి, పిహెచ్‌సి కాలనీ, సుందరయ్య కాలనీ, బైపాస్‌రోడ్డు, డికెడబ్ల్యు కాలేజీ లేఅవుట్, కల్లూరుపల్లి రోడ్డు, నారా యణ స్కూల్, మునిసిపల్ ఎంప్లాయీస్ లే అవుట్, మారుతీ నగర్, ద్వారకా లేఅవుట్, యం.జి.బ్రదర్స్ లేఅవుట్, డ్రైవర్స్ కాలనీ, ఉడ్ కాంప్లెక్స్, ఆటోనగర్, మినీబైపాస్‌రోడ్డు.

27వ డివిజన్: కల్లూరుపల్లి, కనుపర్తిపాడు

28వ డివిజన్: బుజబుజనెల్లూరు

29వ డివిజన్: చంద్రమౌళినగర్ లేఅవుట్, త్యాగ రాజనగర్, వేదాయపాళెం, ఎన్‌జిఓ కాలనీ, టీచర్స్ కాలనీ, జ్యోతినగర్, మినీ బైపాస్‌రోడ్డు.

30వ డివిజన్: స్టేడియం, శిరోమణినగర్, రెవిన్యూ కాలనీ, పోలీస్ కాలనీ, గాయత్రీనగర్, రిత్విక్ లేఅవుట్, గాయత్రీనగర్, చంద్రమౌళీనగర్, సావిత్రీనగర్, వేదాయపాళెం.

31వ డివిజన్: గాంధీనగర్, వెంకటరెడ్డి నగర్, ఆటోనగర్ ఉత్తరం, ఎఫ్‌సిఐ గోడౌన్స్, వీవర్స్ కాలనీ, సుభాష్‌చంద్రబోస్ నగర్, రామ చంద్రారెడ్డి నగర్, రామకోటయ్య నగర్.

32వ డివిజన్: పోస్టల్ కాలనీ, రాజరాజేశ్వరి దేవా లయం, కేశవులునగర్, ఏకె.నగర్, ఎస్‌బిఐ కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హౌసింగ్ బోర్డు కాలనీ, న్యూమిలటరీ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, వేదాయపాళెం, సింహపురి కాలనీ, పొదల కూరురోడ్డు, జిఎన్‌టి రోడ్డు.

33వ డివిజన్: పొదలకూరు రోడ్డు, టీచర్స్ కాలనీ, పోలీసు కాలనీ, తెలుగుగంగ కాలనీ, విద్యుత్ సబ్‌స్టేషన్, కొత్తూరు రాజీవ్‌గృహకల్ప.

34వ డివిజన్: పొదలకూరు రోడ్డు నార్త్, టైలర్స్ కాలనీ, కెఐఆర్ కాలనీ, కొత్తూరు, అంబా పురం, చర్చ్ ఏరియా, ఇందిరమ్మ గృహాలు, అక్కచెరువుపాడు, ఓగూరుపాడు.

35వ డివిజన్: పొదలకూరు రోడ్డు, ఎన్‌సిసి కాలనీ, సంజయ్‌గాంధీనగర్, బ్యాంక్ కాలనీ, హిల్ ఏరియా, వాటర్ ట్యాంక్ రోడ్డు, వెంగళరావు నగర్, ఎస్‌బిటి కాలనీ, చర్చ్‌రోడ్డు, మునిసి పల్ స్కూల్.

36వ డివిజన్: నేతాజీనగర్, కెవిఆర్ లేఅవుట్, చిన్న యామిషన్ రోడ్డు, నేతాజీ నగర్ డొంక, వెం గళరావు నగర్, వాటర్ ట్యాంక్‌రోడ్డు, ఏబిసి బ్లాక్స్.

37వ డివిజన్: నేతాజీనగర్, ప్రగతి నగర్, పైప్‌లైన్ రోడ్డు, దొంగలబావి సంఘం, లేక్‌వ్యూకాలనీ, లక్ష్మీనరసింహపురం, ఇన్‌కాంటెన్ కాలనీ, భాస్కర్ నగర్, ఎస్పీ ఆఫీసు ఎదురురోడ్డు, బారాషహీద్ దర్గా, డికెడబ్ల్యు కాలేజి, నీలగిరి సంఘం, పొదలకూరురోడ్డు.

38వ డివిజన్: పోస్టల్ కాలనీ, జడ్పీ కాలనీ, పెద్దా స్పత్రి, సుజాతమ్మ కాలనీ, జెవిఆర్ కాలనీ, ఆదర్శనగర్, ఎల్‌ఐసి ఆఫీసు, దర్గామిట్ట, జిఎన్‌టి రోడ్డు, ప్రశాంతి నగర్, పొదలకూరు రోడ్డు,అంబేద్కర్ నగర్, పోలీస్ గ్రౌండ్, కుమార్ నర్సింగ్ హోమ్, పోలీసు ఆఫీసు రోడ్డు, నీలగిరి సంఘం, పోలీసు క్వార్టర్స్, టెలికాం క్వార్టర్స్.

39వ డివిజన్: కొండాయపాళెం రోడ్డు, మిలటరీ కాలనీ, సిసిఎస్ నగర్, వేమాలశెట్టి బావి సం ఘం, రామ్‌నగర్, సరస్వతీనగర్, క్రాంతి నగర్, రాజగోపాలపురం, 60 అడుగుల రోడ్డు, వేణుగోపాలస్వామి ల్యాండ్స్, యర్రకట్ట హరి జనవాడ, టెక్మేమిట్ట రోడ్డు, ఇండేన్‌గ్యాస్ రోడ్డు.

40వ డివిజన్: మూలాపేట, రాజాగారి వీధి,

కొరవ 14వ పేజీలో

ఇద్దరమ్మాయిలతో... యావరేజే!



అల్లూరు రహీం

తెలుగు సినిమా పరిశ్రమలో తొలి సిక్స్‌ప్యాక్ హీరో అల్లు అర్జున్. దేశముదురు సినిమాలో సిక్స్ ప్యాక్ బాడీ చూపించి యువతరం హృదయాలు దోచాడాయన. పూరి జగన్నాధ్ దర్శకత్వం వహించిన దేశముదురుతోనే అల్లు అర్జున్ స్టార్ ఇమేజ్ సొంతం చేసుకొన్నాడు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఏడేళ్ల తర్వాత మళ్లీ తయారైన చిత్రం ఇద్దరమ్మాయిలతో. ఈ చిత్రాన్ని సంచలన నిర్మాత బండ్ల గణేష్ నిర్మించాడు. ఇద్దరమ్మాయిలుగా అమలాపాల్, కేథరిన్‌లు జట్టు కట్టారు. ఇద్దరు హీరోయిన్లతో అల్లు అర్జున్ నటించిన తొలి చిత్రమిదే. దీంతో ఈ సినిమాపై అంచనాలు బాగా పెరిగాయి. ఐపిఎల్ మ్యాచ్‌లంటూ ఈ సినిమా విడుదల రెండు వారాలు ఆపారు. వేగంగా సినిమాలు తీసే దర్శకుడు పూరి జగన్నాధ్ వంద రోజుల్లో కాస్త నిదానంగా తీసినా, ప్రేక్షకులకు ఇద్దరమ్మాయిలతో కొత్త అనుభూతిని మిగులుతుందని హీరో అల్లు అర్జున్ చెప్పినా, అంత ప్రత్యేకత ఏదీ ఈ చిత్రంలో కనపడలేదు. తన పాత ఫార్మేట్‌లోనే పూరి జగన్నాధ్ ఈ చిత్రాన్ని లాగేశాడు. మాస్‌కు కావాల్సిన మసాలా, యూత్‌కు కావాల్సిన కొన్ని సన్నివేశాలు డైలాగులతో చిత్రాన్ని నింపేశాడు. దేవిశ్రీప్రసాద్ సంగీతం కూడా పాత బాణీల్లోనే సాగిపోయింది. గణపతి బప్పా, టాప్ లేచిపోద్ది చరణాలతోసాగే పాటలకు ఆయన బీట్లు మార్చి పాత సంగీతం కూర్చిన విషయం పాటలు వింటున్న ప్రేక్షకులకు తెలిసిపోతూనే వుంటుంది. పూరి జగన్నాధ్ వ్రాసిన మాటలు కొన్నిచోట్ల పరిధులు దాటాయి. తుత్తర, కుర్రాళ్లు తుప్పల్లోకి పిలిస్తే వెళ్లండి. కలగా పులగం... బిస్మిల్లా బాత్, తప్పు చేద్దాంరా డైలాగులు కుటుంబసమేతంగా చిత్రానికి వెళ్లిన ప్రేక్షకులను ఇబ్బంది పెడతాయి. రెడ్డి, బ్రాహ్మణిజంపై చర్చ అనవసర రచ్చే. అయితే విదేశీ ఫైట్ మాస్టర్స్ కీచా పర్యవేక్షణలో హీరో అల్లు అర్జున్ చేసిన ఫైట్స్, వళ్లు విరుచుకొని చేసిన డ్యాన్స్‌లు బాగున్నాయి. శంకరాభరణం కోమలిగా అమలాపాల్ ఈ చిత్రంలో బ్రాహ్మణుల పరువు తీసేలా నటించగా, మాడ్రన్ యువతిగా కేథరిన్ రెచ్చిపోయింది. యూరప్, బ్యాంకాక్ అందాలను బాగా చూపడంలో కెమెరామెన్ అమోల్ రాథోడ్ ప్రతిభను అభినందించాల్సిందే. విశ్రాంతికి ముందు దర్శకుడు ఇచ్చిన జర్క్ ప్రేక్షకులను ఆలోచింపజేస్తుంది.

చిత్ర సమీక్ష

చిత్ర కథలోనికి వెళ్తే ప్యారిస్‌లో స్ట్రీట్ మ్యూజిక్ ఫెర్ఫార్మర్‌గా ఉండే సంజు (అల్లు అర్జున్), ఇండియా నుంచి ఫిడేల్ నేర్చుకోను వెళ్లే శంకరాభరణం కోమలి (అమలాపాల్)ను ఆకర్షిస్తాడు. వంశ వారసత్వమైన ఫిడేల్‌ను సంజు ధ్వంసం చేయడంతో కోమలికి అతను దగ్గరవుతాడు. దీన్ని అక్కడి యూనివర్శిటీలో యూరోపియన్లకు ఫిడేల్ నేర్పే ప్రొఫెసర్ ఫిడేల్ బ్రహ్మం(బ్రహ్మానందం) తట్టుకోలేక పోతాడు. ఓ రోజు కోమలి యూరప్‌లోని అండర్ వరల్డ్ గ్యాంగ్ లీడర్ షవార్(షవార్ అలీ) ఓ విదేశీ బ్యాంకర్‌ను ఇండియాలో దోచిన లక్ష కోట్లను దాచను ఒప్పుకోకపోవడంతో కాల్చేస్తాడు. దీన్ని కోమలి తన వీడియో కెమెరాలో చిత్రీకరిస్తుంది. దీంతో ఆమెను ఆ గ్యాంగ్ కిడ్నాప్‌చేసి హతమార్చే ప్రయత్నం చేయడంతో సగం సినిమా అయిపోతుంది. ఇండియాలో కేంద్ర మంత్రి రావు రమేష్ కుమార్తె ఆకాంక్ష(కేథరిన్) సైకాలజీలో ఉన్నత చదువు చదవను యూరప్ వచ్చి కోమలి గతంలో ఉండిన రూమ్‌లో దిగుతుంది. ఒక పెట్టెలో వుండే ఆమె డైరీ చదివే ఆకాంక్ష తెలియకుండానే సంజుకు దగ్గరై అతన్ని ప్రేమించమంటోంది. తాగించి తప్పు చేయమని ఆమె తన రూమ్‌కు కూడా తీసుక వెళ్తుంది. చిత్రం చివర కథ మలుపులు తిరుగుతుంది. కేంద్ర మంత్రి బొగ్గు కుంభకోణంలో దోచిన లక్ష కోట్లు దాచమని షెవర్‌కు ఇస్తాడు. దీనికిగాను తన కుమార్తె ఆకాంక్షను అతనికిచ్చి పెళ్లి చేస్తానంటాడు. ఈ వ్యహారమై వీడియో తీసినందుకుగాను సంజు, కోమలి కుటుంబీకులను షెవర్ గ్యాంగ్ అంతమొందిస్తుంది. వాళ్ల పనిపట్టను ఆకాంక్షను ఎరగావాడి అంతిమంగా సంజు విజయం సాధిస్తాడు. తాను కూడా ప్రేమించినందున తనను పెళ్లాడమంటోంది సంజుతో ఆకాంక్ష. కోమలి ఉందిగా అంటాడు సంజు. అయితే మీరిద్దరూ ఎప్పుడైనా విడిపోతే నాకు కబురంపు అంటూ ఆకాంక్ష రుసరుసలాడుతూ వెళ్లడంతో చిత్రం ముగుస్తుంది. జులాయి హిట్‌తో జోరుమీదున్న అల్లు అర్జున్‌ను నిరాశ పరిచే చిత్రం ఇద్దరమ్మాయిలతో...

అల్లు అర్జున్ రేసు గుర్రం!



ఇద్దరమ్మాయిలతో షూటింగ్ అయిపోగానే కొత్త సినిమా షూటింగ్‌కు హాజరవుతున్నాడు హీరో అల్లు అర్జున్. ఈ సినిమాకు సురేందర్‌రెడ్డి దర్శకుడు. దీనికి రేసుగుర్రం అనే పేరు పరిశీలిస్తున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్. తెలుగు, తమిళ, మళయాళ భాషల్లో ఈ సినిమాను ఒకేసారి విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తోంది. మళయాళంలో బన్నీకి మంచి ఇమేజ్ ఉంది. అక్కడ ఆయన సినిమాలు బాగా ఆడతాయి. ఇప్పుడు తమిళ మార్కెట్ పైనా దృష్టి పెట్టారు. అందులో భాగంగానే రేసుగుర్రంను తమిళంలోనూ దించుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకొంటోంది. ఈ సినిమాకు నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి), డాక్టర్ వెంకటేశ్వరరావు నిర్మాతలు.

ఆవిడను మెప్పించడం కష్టం!



నా నటనతో ఎవరినైనా మెప్పించగలనుగానీ, నా భార్యను మెప్పించలేనంటున్నాడు హీరో ధనుష్. జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు సంపాదించిన ధనుష్‌కు ఇంట్లోనే విమర్శకురాలుంది. ఈ విషయమై ధనుష్ మాట్లాడుతూ మామయ్య రజనీకాంత్ నా సినిమాల్ని బాగా ఇష్టపడుతారు. నా నటనను మెచ్చుకొంటారు. ఆయనకు ఎవరైనా సరే తొందరగా నచ్చేస్తారు. ఎందుకంటే మావయ్యిది చాలా సున్నితమైన మనసు. ఐశ్వర్య అలా కాదు. ప్రతి సన్నివేశాన్ని తీక్షణంగా పరిశీలిస్తుంది. తప్పొప్పుల జాబితా తయారు చేస్తుంది. నటనలో ఇప్పటికీ తనను సంతృప్తిపర్చలేకపోతున్నా. కాని సంతోషించవలసిన విషయేమిటంటే నా సినిమాలు చూసే ఐశ్వర్య నన్ను ప్రేమించి, పెళ్లి చేసుకొందన్నాడు ధనుష్.

లక్ష్మీరాయ్ జోరు!



హీరోయిన్ లక్ష్మీరాయ్ జోరు పెంచింది. భాషతో సంబంధం లేకుండా అన్ని చోట్ల అవకాశాలు అందుకొంటోంది. ప్రస్తుతం కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాణీ రాణమ్మ'లో నటిస్తోంది. ఇందులో అర్జున్ నరసన ఆడిపాడుతోంది. ఇప్పుడు హీరో సిద్దార్థ్ సినిమాలో నటించే అవకాశం చేజిక్కించుకొంది. సిద్దార్థ్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆమె ఆడిపాడనుంది. అయితే ఈ సినిమాలో లక్ష్మీరాయ్ హీరోయిన్ కాదని, ఒక కీలక పాత్ర పోషిస్తుందని తెలిసింది. అయితే ఈ పాత్ర ప్రేక్షకులు గుర్తిండిపోయేలా ఉంటుందని లక్ష్మీరాయ్‌నే చెప్పింది.

మళ్లీ ఐశ్వర్య!



విశ్వసుందరి ఐశ్వర్యరాయ్ అమితాబచ్చన్ ఫ్యామిలీతో కలసిపోయిన తర్వాత మళ్లీ తెరపైకి ఎప్పుడొస్తుందా అని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. వారి ఎదురు చూపులు ఫలించనున్నాయి. యష్‌రాజ్ ఫిలిమ్స్‌లో రణబీర్‌కపూర్ సరసన ఆమె నటించను ఒప్పుకొన్నట్లు ముంబై సినీవర్గాలు కోడైకూస్తున్నాయి. ఇదో ప్రేమకావ్యమంటున్నారు. నచ్చితేగిచ్చితే రొమాంటిక్ డ్రామా మొగుడి ప్రక్కన చేయాలిగానీ... మధ్యలో ఈ ట్విస్ట్ ఏమిటని దూమారం రేగింది. ఇదిట్లా ఉండగా మరోవైపు ఆదిత్య చోప్రా ఐశ్వర్యతో భారీ బడ్జెట్ సినిమా ప్లాన్ చేస్తున్నాడట. కాల్షీట్స్, రెమ్యునరేషన్ సంగతులన్నీ మాట్లాడేసుకోవడం అయిపోయిందనేది మరో వార్త. ఐశ్వర్యని ప్రశ్నించడానికి అందుబాటులో లేదు.

రచనామౌర్య ఆశలపై నీళ్లు!



డ్యాన్సింగ్ రంగం నుంచి వెండితెరపై పాదంమోపిన అందాల భామ రచనామౌర్యకు కాలం కలసిరాలేదు. ఆమె ఆశలపై నీళ్లు పడ్డాయి. తనకున్న ఆశలు ఏమాత్రం నెరవేరకపోగా కెరీర్ రోజురోజుకు గాడితప్పుతుంది. తెలుగులో సలాం హైదరాబాద్, సోంబేరి, సూర్యం, మిత్రుడు, దమ్ము, సుడిగాడు, ఒక్కడినే, ఏం బాబూ లడ్డూకావాలా, సినిమాకెళ్దాంరండి, విజేత చిత్రాల్లో నటించినా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇలా ఎందుకు జరుగుతుందని మౌర్యని కదిలిస్తే పాత్ర పరిధి, దాని బాగోగులు అని కూడా ఆలోచించడం లేదు. వస్తున్న పాత్రలన్నీ ఒప్పేసుకుంటున్నా. అయినా కెరీర్‌లో బ్రేక్ రాలేదని నిట్టూర్చింది.



వివేకాపై మాజీల గుర్రు!

కొన్ని డివిజన్లలో కొత్త నాయకుల మాటకు విలువ

రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి వ్యవహారశైలిపై మాజీ కార్పొరేటర్లు సీనియర్లు గుర్రుగా వున్నారు. గత కొంత కాలంగా నగర రాజకీయాలకు దూరంగా వుండిన వివేకా తిరిగి హుషారుగా కార్పొరేషన్ పరిధిలో తిరుగుతుండడం, నగర రాజకీయాల్లో వేలు పెడుతున్నాడు. ఈ సందర్భంగా నగరంలో గతంలో తన వెంట వున్న మాజీ కార్పొరేటర్లను, సీనియర్ కార్పొరేటర్లను ప్రక్కనపెట్టి కొత్త వారిని ప్రోత్సహిస్తుండడం, వారికి పదవులు కేటాయిస్తుండడం, వారు చెప్పిన వారికి పనులుచేసి పెడుతుండడంతో పలువురు మాజీలు కోపంతో మండి పడుతున్నారు. వివేకా వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి ఆయన వెంట వుండిన తమను కాకుండా అన్ని డివిజన్లలో కొత్త వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తుండడం, వారి మాట చెల్లుబాటు అవుతుండడంతో పలువురు మాజీ కార్పొరేటర్లు వివేకానందరెడ్డి కార్యక్రమాలకు హాజరు కాకుండా, ఆయన్ను కలవకుండా అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చివరకు పేదలకు ఇచ్చే కొళాయి కనెక్షన్ల వ్యవహారంలోనూ కక్ష పూరితంగా వ్యవహరిస్తుండడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మాజీ కార్పొరేటర్లు. ఇటీవల 21వ డివిజన్ పరిధిలోని పెద్దబావి ప్రాంతానికి చెందిన పేదలు బిపిఎల్ కింద కొళాయి కనెక్షన్ పొందేందుకు తగిన మొత్తం చెల్లించారు. ఈ విషయమై మాజీ కార్పొరేటర్ మేకల నరేంద్రరెడ్డిని కలసి విన్నవించారు. ఆయన అధికారులతో చెప్పి కొళాయి కనెక్షన్ ఇప్పించగా స్థానికంగా వుంటూ కాంట్రాక్టర్‌గా పేరొందిన ఖాదర్ బాష ఇది తట్టుకోలేక ఎమ్మెల్యే వివేకాకు చెప్పడం, ఆయన అనుమతితో ఆగమేఘాలపై పేదల కొళాయి కనెక్షన్ కట్ చేయించడం, అందులోనూ పోలీసులను దగ్గర పెట్టుకొని ఈ తంతు జరిపించడం చర్చనీయాంశమయ్యింది. అలాగే మరో సందర్భంలో నెల్లూరు చెరువును ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బర్నాబాసుతో లేకపోతే గుడిసెలు పీకేస్తానని వివేకా స్వయంగా అక్కడి పేదలకు హుకుం జారీ చేయడం ఎమ్మెల్యే తీరును తెలియజేస్తుంది. వివేకా వ్యవహార సరళిపై ఆ పార్టీ సీనియర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఫలితమివ్వని పోలీసు తనిఖీలు!

ఆగని దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు

చైన్ స్నాచింగ్‌లు, పోలీసుల్లా నమ్మించి బంగారం కాజేయడంలాంటి ఘటనలు నగరంలో జరుగుతూనే వున్నాయి. ఏడాది కాలంగా ఇలాంటివి జరుగుతున్నా, పోలీసులు నిఘాపెట్టినా ఈ మోసాలు, దొంగతనాలు ఆగడం లేదు. రోజూ ఏదో ఒక ప్రాంతంలో, ఎక్కడో ఒక చోట ప్రజలు దొంగల బారిన పడి ఆభరణాలు, నగదు కోల్పోతూనే వున్నారు. ఇటీవల నిప్పో సెంటర్‌లో నడిచి వెళ్తున్న ఒక మహిళ వద్దకు వచ్చిన వ్యక్తులు పోలీసులమని పరిచయం చేసుకొని, నగలన్నీ వలిచి జాగ్రత్త చేసుకోవాలని చెప్పి దగ్గరుండి ఆమె చేత సంచిలో పెట్టించినట్లు నటించి వాటిని తస్కరించడం జరిగింది. తాజాగా వేదాయపాళెంలోని ఒక కళ్యాణ మండపంలో పెళ్లికి వచ్చిన చిన్నారికి బెలూన్లు ఆశచూపి 14 సవర్ల నగలు కొట్టేశారు. ఇలాంటివి జరిగినపుడు పోలీసులు దడబడలు సృష్టించి తర్వాత చేతులు దులుపుకోవడం మినహా కఠినమైన చర్యలు చేపట్టడంలో విఫలమౌతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీటిని అరికట్టేందుకు గతంలో ఎన్నడూలేని విధంగా ప్రతి



వాహనాల తనిఖీలో ట్రాఫిక్ పోలీసులు.

సెంటర్‌లో ట్రాఫిక్ సిబ్బంది వాహనాలను నిలిపి రికార్డులు పరిశీలిస్తున్నా, వాహనాలను తనిఖీ చేస్తున్నా ప్రయోజనం కన్పించకపోవడంతోపాటు విమర్శలు ఎదుర్కోవలసి వస్తోంది. వాహనాలు తనిఖీలు చేస్తే పెద్దగా ఉపయోగం లేదని, జైళ్ల నుంచి విడుదలౌతున్న పాత నేరస్తుల కదలికలపై నిఘా కొరవడడం, నేరస్తుల సంచారంపై తగిన దృష్టి సారించకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు అధికమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వడదెబ్బ మృతులకు వెసలుబాటు!

ఈ వేసవికాలంలో వడదెబ్బ తగిలి మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపు విధానంపై విధించిన నిబంధనలను ప్రభుత్వం సడలించింది. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వయసు కలిగిన వారు వడదెబ్బ కారణంగా మరణిస్తే పోలీసు కేసు నమోదు, శవ పరీక్ష తప్పని సరిగా చేయించాలని ప్రభుత్వం నిబంధన విధించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో వడదెబ్బకు మరణించడంతో శవ పరీక్ష చేయడం కష్టతరంగా మారే అవకాశం ఏర్పడింది. ఆపద్బంధు పథకం ద్వారా మృతుల కుటుంబాలకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందనుంది. దీంతోపాటు ఇప్పటికే బీమా కంపెనీలు నిబంధనల ప్రకారం అకాల మరణం చెందితే పోలీసు ఎఫ్‌ఐఆర్ కేసుతోపాటు వివిధ రకాల ధృవీకరణ పత్రాలు బీమా కంపెనీలకు సమర్పించాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం బీమా కంపెనీలతో చర్చించి నిబంధనలు సడలించే విధంగా కృషి చేసింది. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే మండల స్థాయిలో ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సమర్పిస్తే సరిపోతుంది. ఈ కమిటీలో ఎస్ఐ, తహశీల్దార్, వైద్యాధికారి వుంటారు.

బలోపేతమంటూ మూసివేతకు సిద్ధం!

ప్రభుత్వ పాఠశాలల మూతకు విద్యాశాఖ మాయోపాయం

ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని ప్రభుత్వం ఒకవైపు చెబుతూ, మరోవైపు పాఠశాలల మూసివేతకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం ప్రాథమిక విద్య పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వుందో తేటతెల్లం చేస్తున్నది. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచను మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఏడాదికేడాది పిల్లల సంఖ్య తగ్గిపోతుండడంతో వాటిని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా ఆయా పాఠశాలలను మూసివేసేందుకు జెండా ఊపడం విమర్శల పాలౌతోంది. జిల్లా వ్యాప్తంగా 2,957 ప్రాథమిక పాఠశాలలు, 472 ప్రాథమికోన్నత పాఠశాలలు, 318 హైస్కూళ్లు వున్నాయి. చాలా స్కూళ్లలో తగినంత మంది విద్యార్థులు లేరన్న సాకుతో ఆ పాఠశాలలను మూసి వేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. దాదాపు వందకుపైగా పాఠశాలలు ఎత్తివేస్తున్నారు. 83 ప్రాథమికోన్నత పాఠశాలలను డి గ్రేడ్ చేయనున్నారు. నెల్లూరు డివిజన్‌లోని పది మండలాల్లో 19 ప్రాథమిక పాఠశాలలు, కావలి డివిజన్‌లో 16 మండలాల్లో 58 పాఠశాలలు, గూడూరు డివిజన్‌లోని 20 మండలాల్లో గల 59 ప్రాథమిక పాఠశాలలు మూతబడనున్నాయి. దీనితో పాటు అంతమేర ఉపాధ్యాయ పోస్టులు రద్దు కానున్నాయి. ఇంతగా ప్రాథమిక పాఠశాలలు దెబ్బతిని పోతుంటే, మరోవైపు ఏమీ ఎరగనట్లు విద్యాశాఖ అధికారులు విద్యా సంబరాల పేరుతో విద్యా వ్యవస్థను బలోపేతం చేయనున్నామని ప్రకటించడం, ఆర్భాటంగా కార్యక్రమాలు నిర్వహించడాన్ని చూసిన విద్యార్థులు, తల్లితండ్రులు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిపై మండిపడుతున్నారు.

యాష్‌పాండ్ భూముల బాధితులకు ఊరట!

సముద్ర తీరప్రాంతంలోని నేలటూరు సమీపంలో యాష్ పాండ్ నిర్మాణం చేపట్టిన ఎపి జెన్‌కోకు చెన్నైలోని ట్రిబ్యునల్ షాక్ ఇచ్చింది. గత రెండు నెలల నుంచి నేలటూరు సమీపంలోని ఆరు గ్రామాల ప్రజలు బూడిద ప్లాంటు నిర్మాణం చేపట్టరాదని ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ముందుగా నిర్ణయించిన ప్రాంతంలో కాకుండా గ్రామాల మధ్య వుండే భూముల్లో బూడిద ప్లాంటును ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఏర్పడుతాయని స్థానిక గ్రామాల ప్రజలు మండల తహశీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి అధికారిని కలిసి విన్నవించుకున్నారు. కానీ ఏ ఒక్కరు కూడా వీరి ఆందోళనను అర్థం చేసుకోలేక పోయారు. ఆందోళనలు, ధర్నాలు చేస్తే ఎపి జెన్‌కో అధికారులు పోలీసు బలగాల సహాయంతో నిర్మాణ పనులు చేపట్టాల్సి వచ్చింది. ఇక గత్యంతరం లేక చెన్నైలోని పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్‌ను రైతులు ఆశ్రయించి బూడిద ప్లాంటు వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. రైతుల అభ్యర్థనలను పరిశీలించి ట్రిబ్యునల్ నిర్మాణ పనులను తక్షణం నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎపి జెన్‌కో విద్యుత్ ప్లాంటు వద్ద మోహరించి వున్న పోలీసు బలగాలు వెనక్కి వెళ్లిపోయాయి.

● ఎసిబి దాడుల్లో తప్పించుకొన్న

వైద్య ఆరోగ్య శాఖలోని తిమింగలాలు!

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖాధికారులు జరిపిన దాడుల్లో పెద్ద తిమింగలాలు తృటిలో తప్పించుకున్నాయి. ఈ నెల 28వ తేదీ ఆ శాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. మధ్యాహ్నం భోజనాలు ఇక్కడే ఏర్పాటు చేశారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఎసిబి అధికారులు కార్యాలయంలోకి ప్రవేశించి అన్ని విభాగాల సిబ్బందిని కదలకుండా, సెల్‌ఫోన్లు ఆఫ్ చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వసూళ్ల రాజాలుగా పేరొందిన ఇరువురు సీనియర్ అసిస్టెంట్‌లు ముందుగానే కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. ఎసిబి డిఎస్పీ భాస్కర్‌రావు, ముగ్గురు సిఐలు, ఇద్దరు కానిస్టేబుళ్లు అన్ని విభాగాల నుంచి కీలక ఫైళ్లను తెప్పించుకుని పరిశీలన జరిపారు. మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఫైళ్ల తనిఖీలు చేశారు. 30వ తేదీ పదవీ విరమణ చేసిన వైద్యాధికారి డాక్టర్ మాశిలామణిని వివిధ అంశాలపై డిఎస్పీ ప్రశ్నించారు. కాంట్రాక్టు సిబ్బంది నియామకం, డిప్యూటేషన్లపై సిబ్బంది నియామకం, మందుల కొనుగోలు, ప్రైవేటు బ్యాంకుల్లో నిధులు డిపాజిట్ చేయడంపై పరిశీలన జరిపారు. మాశిలామణి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంటు వసూళ్లకు తెరలేపాడన్న ఆరోపణలున్నాయి. కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి చాలా రోజులు నుంచి పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఎసిబి డిఎస్పీ వసూలు రాజాలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలని నిఘా వుంచారు. కానీ పరిస్థితులు అనుకూలించక పోవడంతో కార్యాలయంలో ఫైళ్ల తనిఖీకి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా మందుల కొనుగోళ్లకు సంబంధించి భారీస్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే ఎసిబి అధికారులు పూర్తి వివరాలు సేకరించినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వివిధ పథకాల అమలుకోసం విడుదల చేసిన నిధుల్ని జాతీయ బ్యాంకుల్లో కాకుండా ప్రైవేటు బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వున్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి సీనియర్ అసిస్టెంటు ఈ వ్యవహారం నడిపాడు. ఫైళ్లను పరిశీలించి ఏదైనా అక్రమాలు జరిగినట్లు బయటపడితే డిఎం అండ్ హెచ్‌ఓపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని డిఎస్పీ భాస్కర్‌రావు చెప్పారు. మాశిలామణి పదవీ విరమణకు రెండు రోజుల ముందు ఈ దాడి జరగడం సంచలనం సృష్టించింది. దీన్ని వల్ల ఆయనకు పెన్షన్, అరియర్స్ నిలిచిపోయే అవకాశం వుంది.

డివిజన్ల వివరాలు

11వ పేజీ కొరవ

రామయ్యబడి, పోలీసు క్వార్టర్స్, ఫత్తేఖాన్ పేట, సిఎఎం హైస్కూల్‌రోడ్డు, బ్రాహ్మణవీధి, ఇఎస్ఆర్ఎం స్కూల్, కొండదిబ్బ, మల్లికార్జున నగర్, భువనేశ్వరి అగ్రహారం, కె.రామయ్య వీధి, రాజాగారి బంగ్లా, చమండివారితోట, పొదలకూరురోడ్డు, తిరుమలవీధి, నందితోట.

41వ డివిజన్: యాదవవీధి, రాగిచెట్టు, రాజాగారి వీధి, రాజాగారి లేఅవుట్, పల్లి మిట్ట, కోనేటి మిట్ట, లాలా తోట, మన్సూర్ నగర్, కొండ దిబ్బ, ఖుద్దూస్ నగర్, డైకస్ రోడ్డు, గాయ్ కసాయి వీధి, ట్రావర్స్ పేట (తిరిసిపేట), సిఏఎం రోడ్డు, మార్కెట్ ఏరియా, మార్కెట్ రోడ్డు.

42వ డివిజన్: సిఏఎం హైస్కూల్, రమేష్‌రెడ్డినగర్, జిఎన్‌టిరోడ్డు, బైరాగిమఠం ఏరియా, రైతు బజార్, ఫత్తేఖాన్‌పేట, సఖిలంవారివీధి, అరిగెలవీధి, పెన్షన్ లైన్, ఫత్తేఖాన్‌పేట, ట్రావర్స్ పేట, బెస్తవీధి, రామాలయం వీధి.

43వ డివిజన్: ఏసియస్ రోడ్డు, ఆర్ఆర్.రోడ్డు, జిఎన్‌టి రోడ్డు, అత్తితోట అగ్రహారం, జొన్నల గడ్డవారి వీధి, బృందావనం, కాపువీధి, ఆనం వారి వీధి, గడ్డంవారి వీధి, మండపాలవీధి, వేముగుంటవారి వీధి, చిన్నబజార్, కాకర్ల వారి వీధి, పణతులవారి వీధి, ముంగమూరు వారి వీధి, ఎంవి.అగ్రహారం, తిప్పరాజువారి వీధి, ఆచారివీధి, గాంధీబొమ్మ, తిప్పరాజు సత్రం, మధ్వపతివారి వీధి.

44వ డివిజన్: అధ్యక్షం వారి వీధి, శిఖరం వారి వీధి, ముంగమూరు వారి వీధి, రాయాజివీధి, తిప్పరాజువారి వీధి, చాకలి వీధి, ఆచారి వీధి, దండువారి వీధి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి, బెస్తవారి వీధి, బ్యారెక్స్, జస్టిస్ అన్సారీ రోడ్డు, మహబూబ్‌ఖాన్ పార్క్ ప్రాంతం, లంగర్ ఖానా, కలెక్టర్ ఆఫీసు , కర్నాల వీధి.

45వ డివిజన్: పాత పెద్దాస్పత్రి రోడ్డు, నారాయణ రావు పేట, రాజేంద్ర నగర్, కుక్కలగుంట, ఉయ్యాల కాలువ కట్ట, సవరాల వీధి, గిడ్డంగి వీధి, చిన్నబజారు, కృష్ణమందిరం వీధి, కామాటి వీధి, బొగ్గుల వీధి, జండావీధి ప్రాంతం, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు, కంసాలి వీధి, గుప్తా పార్కు ప్రాంతం, ములుమూడి బస్టాండ్ ప్రాంతం.

46వ డివిజన్: డైకస్‌రోడ్డు, పెద్దబజారు, కోటమిట్ట రోడ్డు, దాడివారి వీధి, బొందిలి వీధి, పొన గల్ రాజా రోడ్డు, జండావీధి లైన్లు, 1వ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంతం.

47వ డివిజన్: కోటమిట్ట, మెక్లిన్స్ రోడ్డు, వాకర్స్ రోడ్డు, విరాట్ నగర్, మన్సూర్‌నగర్ పార్ట్, ఖుద్దూస్‌నగర్ పార్ట్, కోటమిట్ట డౌన్, కరెంటు ఆఫీసు ఎదురు లైన్లు.

48వ డివిజన్: కొత్తూరు పార్ట్, పరమేశ్వరి లే అవుట్, పుత్తా ఎస్టేట్, రాజీవ్ గృహకల్ప, పొట్టేపాళెం గ్రామం డొంకరోడ్డు, ఇరుగాళమ్మ గుడి ప్రాంతం, జొన్నవాడ రోడ్డు.

49వ డివిజన్: ఆనం వెంకటరెడ్డి మునిసిపల్ వర్కర్స్ కాలనీ, మెక్లిన్స్‌రోడ్డు, పాత పెద్దాస్పత్రి రోడ్డు, జయలలిత నగర్, పొర్లుకట్ట, పొట్టేపాళెం రోడ్డు, డిఎంఅండ్‌హెచ్ఓ క్వార్టర్సు, పాత మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు.

50వ డివిజన్: జివి.సుబ్బారెడ్డితోట రోడ్డు, పొర్లుకట్ట, ఈద్గామిట్ట, పాత పెద్దాస్పత్రి రోడ్డు, నారాయణ రావుపేట, బిఇడి కాలేజీ, బ్రాహ్మణవీధి, బొమ్మా కేశవులు ఆస్పత్రి ప్రాంతం, శ్రీనివాస నగర్, తూకుమానుమిట్ట, మెట్లరేవు, సంత పేట.

51వ డివిజన్: సంతపేట, కటారిపాళెం, ఏసి సుబ్బారెడ్డి రోడ్డు, అర్చన సినిమా హాలు, వినాయక హాలు, పాత పెద్దాస్పత్రి రోడ్డు, ఆన కట్ట రోడ్డు, సుదర్శనం వారి వీధి, ఆంజనేయ స్వామిగుడి వీధి, తూకుమానుమిట్ట, మాగుంట సుబ్బరామి రెడ్డి కాలనీ, దోభీఘాట్, బుజ్జమ్మ రేవు, సంత పేట, కామాక్షినగర్.

52వ డివిజన్: కపాడిపాళెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు, ఇసుక డొంక రోడ్డు, ఆనకట్ట రోడ్డు, సుభాష్ చంద్రబోస్ రోడ్డు, ఏబిఎం కాంపౌండు, మండల రెవిన్యూ ఆఫీసు, మేరి నాయుడు వీధి, మంద్ర వీధి, సుబేదార్‌పేటరోడ్డు, ఆర్ఆర్.వీధి, పాత ట్రంకురోడ్డు.

53వ డివిజన్: రంగనాయకులపేట, ఇసుకడొంక, యాదవ వీధి, గోపురం వీధి, పెద్దతోట, రైల్ వీధి, రైల్వే క్వార్టర్స్, అమెరికన్ హాస్పిటల్, సెయింట్‌పీటర్స్ స్కూలు రోడ్డు, ఆనకట్టరోడ్డు, పెన్నానది ఆనకట్ట.

54వ డివిజన్: సాలుచింతల, గవర్నమెంట్ పాలి టెక్నిక్ కాలేజీ, బాంబేరోడ్డు, డాక్టర్స్ లేఅవుట్, ఎఫ్‌సిఐ గోడౌన్స్, గాంధీ గిరిజన కాలనీ, గవర్న మెంట్ ఐటిఐ, వెంకటేశ్వరస్వామి దేవస్థానం, శాంతినగర్, మసీదు ప్రాంతం, మిల్క్ డైరీ, జిఎన్‌టి రోడ్డు, రైల్వే ట్రాక్ రోడ్డు.

డాక్టర్ పెంచలయ్య పదవీ విరమణ



నెల్లూరులో ఎము కల డాక్టర్‌గా సుప్రసి ద్ధుడు, పెద్దాసుపత్రిలో 26 ఏళ్లపాటు ప్రజలకు సేవ లందించిన డాక్టర్ ఎ.పెంచ లయ్య 31వ తేదీ పదవీ విరమణ చేశారు. పెంచ లయ్య స్వగ్రామం రాపూరు మండలంలోని గోను పల్లి. తిరుపతిలోని వెంకటేశ్వర మెడికల్ కాలేజిలో డాక్టర్ కోర్సు చదివిన ఆయన పాండిచ్చేరిలోని ప్రతి ష్టాత్మక సంస్థ జిప్మర్‌లో శిక్షణ పొందారు. ఆయన శేషజీవితం సుఖమయంగా సాగాలని కోరుకొంటు న్నాం.

ఎంసెట్‌లో నెల్లూరు విద్యార్థికి 11వ ర్యాంకు



నెల్లూరు మాగుంట లేఅవుట్ నివాసి డాక్టర్ ఆర్.రాజశేఖర్ కుమారుడు ఆర్.హాలోక్ శ్రీతేజ్ 5వ తేదీ ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో మెడికల్ విభా గంలో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించాడు. హాలోక్ శ్రీతేజ్ విజయవాడ లోని శ్రీచైతన్య నారాయణ కాలేజిలో ఇంటర్మీడి యట్ చదివాడు. టెన్త్ క్లాస్ మాగుంట లేఅవుట్ లోని కెకెఆర్ గౌతమ్స్ స్కూల్‌లో చదివిన ఈ విద్యా ర్థికి 550 మార్కులు వచ్చాయి. ఇంటర్మీడియట్‌లో 970 మార్కులు సాధించిన శ్రీతేజ్ తల్లి కె.ఆశాలత నారాయణ మెడికల్ కాలేజిలో గతంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. వీరి స్వగ్రామం వాకాడు.

నెల్లూరు అమ్మాయికి మెడిసిన్‌లో 13వ ర్యాంకు!



6వ తేదీ ప్రకటించిన ఎంసెట్ పరీక్షా ఫలితాల్లో నెల్లూరమ్మాయి అన్నదేవుల భవ్యారెడ్డి మెడికల్ ఓపెన్ కేటగిరి విభాగంలో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు, బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. భవ్యారెడ్డి ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య నారా యణ కాలేజిలో చదివింది. భవ్యారెడ్డి నెల్లూరు మూలపేట వాస్తవ్యులు విశ్రాంత న్యాయమూర్తి అన్న దేవుల వెంకురెడ్డి మనుమరాలు. డాక్టర్ అన్నదేవుల రమేష్, డాక్టర్ భవానిల కుమార్తె.

నెల్లూరు కీర్తిప్రతిష్టలు పెంచిన వీరికి మా అభినందనలు.

రసవత్తర రాజకీయ వినోదం!

మొదటి పేజీ కొరవ

అయితే ఆ పార్టీ జిల్లా నేతలలో మాత్రం ఆ ఉత్సా హం లేదు. శాసనసభ ఎన్నికలకు ముందు ఇది లేనిపోని చికాకులు తెచ్చి పెడుతుందన్నది వారి భయం. అది మునిసిపల్ వార్డు అయినా, పంచా యితీ సర్పంచ్ అయినా, మండల అధ్యక్ష పదవి అయినా టిక్కెట్ల కోసం తీవ్రమైన పోటీ వుంది ఆ పార్టీలో. ఒకరికి ఇస్తే ముగ్గురు నలుగురు అలుగు తారేమో అన్నది జగన్ పార్టీ నేతల భయం. ఈ అలుక పాన్పు ఎక్కినవారు రేపు తమ ఎన్నికలో వెన్నుపోట్లు పొడుస్తారన్నది ఆందోళన. మొత్తంమీద మూడు పార్టీలలోనూ ఎన్నికల పట్ల ఆసక్తి లేదు.

సహజంగానే మునిసిపల్ ఎన్నికల మీద, మరీ ముఖ్యంగా నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ మీద జనంలో చర్చ అధికంగా వుంది. జిల్లాలో ఇప్పుడు మునిసిపాలిటీల సంఖ్య ఆరుకు పెరిగి పోయింది. పాత నెల్లూరు, గూడూరు, కావలి, వెంకటగిరికి తోడు కొత్తగా ఆత్మకూరు, నాయుడుపేట వచ్చాయి. వీటిలో ఆత్మకూరు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి చాలా ముఖ్యం. జగన్ గాలి జోరు తప్పించుకొని రేపటి ఎన్ని కలలో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎట్టైనా గెలవాలని దీక్ష పూని వున్నాడు మంత్రి. అందు కోసం కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు క్రుమ్మ రిస్తున్నాడు. ఆత్మకూరు మునిసిపాలిటీ ఆయనకొక లిట్మస్ టెస్ట్. ఈ చిన్న పట్టణంలో గట్టెక్కితే నియో జకవర్గంలో మంత్రికి ఢోకాలేదన్న ప్రచారం జరుగు తుంది. దానివల్ల ఎంత ప్రయోజనమో చెప్పలేము. ఓడితే అంతే ప్రమాదం. మంత్రి పని ఖాళీ అని గేలిచేస్తారు. దానితో ఆత్మకూరు మునిసిపాలిటీ మీద ఇప్పటి నుంచే తన దృష్టి మొత్తం కేంద్రీకరిస్తున్నాడు రామనారాయణరెడ్డి.

నెల్లూరు మునిసిపాలిటీ ఆనం కుటుంబానికి జీవనాధారం. వారి రాజకీయాలకు అదే కేంద్ర స్థానం. దాన్ని పట్టుకోవడానికి ఎంతకైనా తెగిం చడం వారికి అలవాటు. ఈసారి కూడా అదే పం తం తప్పదు. అయితే పరిస్థితులు అనుకూలిస్తాయా అన్నది ప్రశ్న. పోయిన ఎన్నికలలో వైఎస్ అధికా రంలో వుండి, చేతినిండా డబ్బు వుండి, అధికారుల నెత్తిన స్వారీ చేసే స్థితిలో కూడా ఆనం వారి బలం 18 స్థానాలకు పరిమితమైంది. ఈసారి పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి. వివేకా పేరు చెప్తే జనం అసహ్యించుకొంటున్నారు. ఆనం సోదరుల దోపిడీ, అహంకారం, అరాచకత్వాలు పట్టణ ప్రజ లలో ఏహ్య భావాన్ని సృష్టించి వున్నాయి. ఈ నేప థ్యంలో గతంలో వచ్చిన 18 స్థానాలైనా దక్కు తాయా అన్నది అనుమానం.

నగరంలో జగన్ పార్టీ చాలా పటిష్టంగా వుంది. వీధి వీధినా కార్యకర్తలు, అభిమానులు వున్నారు. మేకపాటి, కాకాణి పేచీల లోపం వున్నా, కార్యకర్తలలో మాత్రం ఉత్సాహం ఉరకలేస్తున్నది. ఇంత బలిష్టమైన ప్రత్యర్థులతో పోటీపడే సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకి, ఆనం సోదరులకు వుందా అన్నది సందేహం. అట్లాని వారు సులభంగా ఓటమి అం గీకరించరు. తమ సర్వ శక్తులూ ధారపోస్తారు. టక్కుటమార విద్యలన్నీ ప్రదర్శిస్తారు.

మొత్తానికి నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు మాత్రం జిల్లా ప్రజలందరికీ రసవత్తరమైన రాజకీయ వినోదం కల్గిస్తాయనడంలో సందేహం లేదు.

జనవాణి

2వ పేజీ కొరవ

ప్రాథమిక సౌకర్యాలు కల్పించకుండా, తినుబండా రాల రేట్లు అదుపులో పెట్టకుండా సినిమా టిక్కెట్ల రేట్లు పెంచడం అన్యాయం. ఈ వ్యవహారంలో జిల్లా అధికారులు స్పందించాల్సి వుంది.

కె.రమణయ్య నెల్లూరు

నెల్లూరుముచ్చట్లు

3వ పేజీ కొరవ

రైన అధికారులు జిల్లాలో చాలా మంది ఉన్నారు. కానీ వారి పాపమింకా పండలేదు.

గోపుర నిర్మాణానికి వెంకయ్యనాయుడు విరాళం

వెంకటాచలం మండలం చవటపాళెంలోని కోదండరామస్వామి ఆలయంలో గాలిగోపుర నిర్మా ణానికి బిజెపి సీనియర్ నాయకులు ఎం.వెంకయ్య నాయుడు 12 లక్షల రూపాయలు విరాళంగా అంద జేశారు. ఆలయ ఆధునీకరణ, గాలిగోపురం నిర్మా ణానికి 32లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచ నాలు వేయగా అందులో ఈ మొత్తాన్ని వెంకయ్యనాయుడు ఇచ్చారు. దీనికి సంబంధించిన భూమి పూజలో వెంకయ్యనాయుడు దంపతులతో పాటు కుమార్తె దీప, కుమారుడు హర్షవర్ధన్ తది తరులు పాల్గొన్నారు.

పాండురంగ అన్నదాన సమాజం ఉచిత హాస్టల్!

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ పాండురంగ అన్నదాన సమాజం నేతృత్వంలో పేద ఆర్యవైశ్యుల పిల్లలు చదువుకొనేందుకు ఉచిత హాస్టల్ వసతి కల్పి స్తున్నట్లు సమాజం కార్యదర్శి మెంటా నరసింహా రావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకొనే విద్యార్థులు ఈ నెల 10వ తేది నుంచి దరఖాస్తులు సంఘ కార్యాల యంలో తీసుకొని 22వతేదీ లోగా ఇవ్వాలన్నారు.

పదరంగం -70

నిర్వహణ : బాబాజీ

1		2	3	■	4	5	6	7	
	■	8		9	■	10			■
11	12		■	13			■	■	14
■		■	15		■	16	17	18	■
19	■	20		■	21	■	22		■
23	24			■	25	26	■	27	28
29		■	■	30			31	■	
■	■	32				■	33	34	
35			■	36		37	■		■
	■	38			■	39			

అడ్డం

1. అంతరం లేకుండా ఎల్లప్పుడు (4)
4. మైసూరు నది (5)
8. తడబడిన భానుడు (3)
10. అమ్మాయ్యాలు (3)
11. నిప్పును కప్పి ఉంచే బూడిద తడబడింది (3)
13. అటునుంచే వ్యవసాయ పనివాడు (3)
14. ఇంగ్లీషు తేనీరు (1)
15. ఒట్టు, ప్రమాణం (2)
16. దండోరా (3)
20. మిరపకాయ రుచి అటునుంచి (2)
22. అటునుంచి సామర్థ్యానికి ముందు ఉండేది (2)
23. తన్మయత్వం (4)
25. ఎల్లప్పుడు, ఒక సినీనటి(2)
27. అటునుంచి శివుని ఆయుధం (2)
29. అటునుంచి సర్పం (2)
30. యు.ఎస్.ఎ. (4)
32. పేకల్లో ఆసు ఆటీనుతోపాటిది (4)
33. తడబడిన కాలుడు (3)
35. కరవడం (3)
36. తడబడిన తలపు (3)
38. అటునుంచి కుశుడి సోదరుడు (3)
39. కాచిన పాల మీది మీగడ పొరలు (4)

నిలువు

1. వేలిముద్ర (3)
2. శరీరం (3)
3. క్రింద నుంచి బరువు (2)
5. తెలుగు ఆక్షన్ పాట (4)
6. క్రింద నుంచి ఆచారిని ఇలాగే పిలుస్తాం (2)
7. తోక తెగిన నల్లరంగు (2)
9. క్రింద నుంచి తలతెగిన వానరుడు (3)
12. తెలుగు టేస్ట్ (2)
15. అంబరం (3)
17. మోక్షం (2)
18. క్షేమం (3)
19. ఆగ్రహం (3)
20. క్రింద నుంచి శాపం కాదు (2)
21. తెలుగు ఫినిషింగ్ టచ్ (5)
24. క్రింద నుంచి వ్యవసాయ సాధనం (2)
26. మార్గం, దోవ (2)
28. శూరత్వం కలవాడు (3)
30. ఇవతల కాదు (4)
31. తెలుగు లెగ్ (2)
32. దేవయాని ప్రేమించిన వాడు (3)
34. బహుమతి (3)
35. కోతి (2)
37. చెట్టు తీగ (2)

సమాధానాలు

పదరంగం -69

[1]సౌ	ర	[2]భం		[3]రో	ద	[4]న		[5]కా	లు
మి		[6]గి	[7]డ్డం	గి		[8]కు	[9]మా	ర్తె	
[10]త్రి	[11]ష		అ		[12]క	లు	వ		[13]బా
	[14]ర	క్తం		[15]పై	ర	డు		[16]చ	ని
[17]మ	త్తు		[18]కు	రు	చ		[19]వ	ర	స
రి		[20]ప		[21]గు	ర	[22]క		ణం	
[23]ది	వా	లా			[24]ణా	రు	[25]అ		[26]వి
		[27]య	కా		[28]లు	ణా	నా		డు
[29]ప	[30]య	నం		[31]ఆ		[32]ని	స	[33]ప	ద
[34]గ	తి		[35]దా	శ	ర	ధి		[36]క్క	ల

సంక్షిప్త సింహపురి

పని చేసి పేరు తెచ్చుకోండి!

పంచాయితీ ఎన్నికలు ముందున్న దృష్ట్యా పోలీసులు బాధ్యతగా పని చేసి పేరు తెచ్చుకోవాలని గుంటూరు రేంజ్ ఐజిగా నియమితులైన పి.వి. సునీల్‌కుమార్ నెల్లూరు పోలీసు అధికారులను కోరారు. ఐజిగా బాధ్యతల స్వీకరణ అనంతరం నెల్లూరు పర్యటనకు వచ్చిన ఆయన ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన నేర సమీక్షా సమావేశంలో పాల్గొని పలు సూచన లిచ్చారు. ఎన్నికల సమయంలో ఏమీ జరగదని ఊహించి ఉండకుండా తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుంటే నేరాలు జరగవన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తిం చడం తోపాటు పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా వుంచి వారు ఏం చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు. చోరీలను అదుపు చేసేందుకు పగలు, రాత్రి గస్తీలను ముమ్మరం చేయాలన్నారు. చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్ ద్వారా బోడిగాడి తోటలోని పిల్లలకు నెల్లూరు పోలీసులు చేస్తున్న సేవలను ఎస్పీ రమణకుమార్ సిడి వేసి ఐజికి వీడియో చిత్రాన్ని చూపించారు. ఎఎస్పీ మూర్తి, నెల్లూరు డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి, రూరల్ డిఎస్పీ బాలవెంకటేశ్వరరావు, ఆత్మకూరు డిఎస్పీ రాజమహేంద్రనాయక్, కావలి డిఎస్పీ ఇందిర, పలువురు సిఐలు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

సతీష్‌రెడ్డికి మరో అవార్డు!



నెల్లూరీయుడు, హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ డైరెక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి కీర్తి కిరీటంలో మరో అవార్డు వచ్చి చేరింది. ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) నావిగేషన్స్ రంగంలో అత్యుత్తమ పరిశోధనలకుగాను రాకెట్ అండ్ టెక్నాలజీస్ అవార్డును ఈ యేడాది సతీష్‌రెడ్డికి ప్రకటించింది. మే 28తేది ఈ అవార్డును బెంగుళూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి వి.నారాయణస్వామి సతీష్‌రెడ్డికి అందించారు. అవార్డు, జ్ఞాపికతో పాటు 25వేల రూపాయల నగదు బహుమతి కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్రోచైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్, రక్షణమంత్రి శాస్త్ర సాంకేతిక సలహాదారుడు డాక్టర్ వి.కె.సారస్వత్ కూడా పాల్గొన్నారు.

చెత్త కనపడకూడదు!

నెల్లూరు నగరంలో పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని కార్పొరేషన్ కమిషనర్ జాన్ శ్యాంసన్ హెచ్చరించారు. తన ఛాంబర్‌లో వైద్యారోగ్య, రెవిన్యూ విభాగాల అధికారులతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ఎక్కడికక్కడ చెత్త కనపడుతుంది. అలా కాకుండా ప్రతి రోజూ డంపింగ్ యార్డులకు తరలించండి. డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలను దోమల బారి నుంచి కాపాడండి. శానిటేషన్ విషయంలో అశ్రద్ధ వహిస్తే సస్పెండ్ చేసి పారేస్తానన్నారు. రెవిన్యూ విభాగంలోని బిల్ కలెక్టర్లు, ఆర్ఐలు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకుంటే చర్యలు తప్పవన్నారు. కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు జరగాలంటే రెవిన్యూ వసూళ్లు ప్రధానమని కమిషనర్ చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో కె.భాగ్యలక్ష్మి, ఆర్ఓ చెంచయ్య, శానిటరీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


అనిల్‌కుమార్ ప్రజాదీవెన!



ప్రజాదీవెన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ 50వ డివిజన్‌లోని వెంకటేశ్వరపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాదీవెనలో భాగంగా గడపగడపకు వెళ్తుంటే ప్రజలు త్రాగేదానికి మంచినీళ్లు లేవని చెబుతున్నారు. వీధిలైట్లు వెలగక చిమ్మ చీకట్లో తిరుగుతూ ప్రజలు కష్టాలు పడుతున్నారు. కాని అధికారంలో వున్న నేతలకు ఈ వ్యవహారాలేవీ పట్టడం లేదు. కనీసం కార్పొరేషన్ అధికారులైన ప్రజల కష్టాలను పట్టించుకొని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సిహెచ్.నాగరాజు, ఎం.నాగసుబ్బారెడ్డి, కత్తి రామచంద్రయ్య, సింగనబోయిన వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, జెన్సీ, వెంకటరమణయ్య, షేక్ మస్తాన్, జి.నాగభూషణం, షేక్ జంషీర్, జమీర్, సహదేవరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, హజరత్, పోలంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బిసి సబ్‌ప్లాన్ ఉద్యమం!

భారతదేశంతోపాటు, రాష్ట్ర జనాభాలో 52 శాతానికి పైగా వున్న బిసిలు అన్నిరకాలుగా అణచి వేతలకు గురవుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కె.విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలను అణచివేతల నుండి విముక్తి కలిగించేందుకు బిజెపి బిసి సబ్‌ప్లాన్ మహోద్యమాన్ని నిర్మాణం చేస్తుందన్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అని రాజకీయ పార్టీలు 50శాతం తగ్గకుండా, బిసిలకు సీట్లు కేటాయించాలన్నారు. బిసిలకు కేటాయించిన స్థానాల్లో ఇతరులు పోటీకి దిగకుండా ఆయా పార్టీలే చర్యలు తీసుకోవాలన్నారు. కుల వృత్తులను నమ్ముకొని జీవించే బిసిలు పాలకుల, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి బలై వెనుకబడి మరింత దారిద్ర్యానికి లోనవుతున్నారన్నారు. ఆకలి చావులు, ఆత్మహత్యలు, బిసి కులాల్లోనే ఎక్కువగా వున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సామాజిక ప్రయోజనాలు పాటించకుండా ఎన్నికల్లో గెలుపు గుర్రాలను వెతకడం దారుణమన్నారు. సబ్‌ప్లాన్ ద్వారా బిసిలందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని విజయలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు.



రైతు లోకం

కొబ్బరి చీడపీడలు - యాజమాన్యం!

కొబ్బరిపై ఆశించే నల్లి, ఆకు తేలు, గానోడెర్మా తెగులు నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.

ఇరియోఫిడ్ నల్లి

నల్లి ఆశించి రాలిపోయిన కొబ్బరి పిందెలను, కాయలను నాశనము చేయవలెను. వేప పిండి 5–10 కిలోలు చెట్టుకు సంవత్సరానికి వేయాలి. వేపపిండితోపాటు ఇతర సేంద్రీయ ఎరువులు విరివిగా వాడాలి. సారవంతమైన భూములలో అరటి, కంద, పసుపు లేక కూరగాయల వంటి అంతర పంటలు పండించుట ద్వారా నల్లి తాకిడిని తగ్గించవచ్చు. వేప సంబంధమైన అజాడిరిక్టిన్ 10వేలు పిపిఎం, 5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి గెలలపై పిచికారీ చేయాలి. లేక 10 మిల్లీలీటర్లు మందుకు 10 మిల్లీలీటర్ల నీరు చెట్టుకు చొప్పున

డాక్టర్ కె.పుల్లంరాజు
కోఆర్డినేటర్,
ఏరువాక (డాట్ సెంటర్), నెల్లూరు.

వేరు ద్వారా ఎక్కించాలి. ఈ విధంగా ఒక సంవత్సరంలో మూడుసార్లు పెట్టవలెను.

ఆకు తేలు

పురుగు తీవ్రత ఎక్కువగా వున్నప్పుడు మోనోక్రోటోఫాస్ మందు 10 మిల్లీలీటర్లు 10 మిల్లీలీటర్ల నీటిలో కలిపి వేరు ద్వారా పెట్టాలి.

గానోడెర్మా తెగులు యాజమాన్యం

గానోడెర్మా తెగులు ఉన్న నేలల్లో కొబ్బరి చెట్టుకు ప్రతి సంవత్సరం 50 గ్రాములు ట్రైకోడెర్మా విరిడే అనే శిలీంద్రపు పొడిని 5 కిలోల వేప పిండితో కలిపి వేయాలి. ఈ ట్రైకోడెర్మా విరిడి శిలీంద్రపు పొడిని ఖచ్చితంగా వేపపిండితో కలిపి వేయాలి. కొబ్బరి తోటలో ఏ ఒక్క చెట్టుపై గానోడెర్మా తెగులు లక్షణాలు కనిపించినా, ఆ తోటలోని అన్ని చెట్లకు పైన వివరించిన విధంగా చర్యలు చేపట్టాలి.

J/Nellore/008/12-14
జిల్లాలో
Regn.No. : RN 1156 / 57
16
7 జూన్ 2013
ప్రకటన

మెడికల్ చరిత్రలో 'ఆల్‌టైమ్ రికార్డ్'

నీట్-2013 లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు

ఎంసెట్-మెడికల్ లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు

నారాయణ శ్రీచైతన్య కే





నీట్ - 2013 రాష్ట్ర స్థాయిలో

1	2	3	4	5	6	7	8	9	10
Rohith Kumar .Y H.T. No. 8224025	A. Praveena H.T.No. 6405344	Y. Abhiram H.T.No. 5902022	M. Jagadeesh Reddy H.T.No. 8206025	TNC Pranav H.T.No. 5901038	SSK Venkatesh H.T.No. 8410135	G. Abhinav H.T.No. 6405298	P. Likitha H.T.No. 8202481	S. Dheeraj Reddy H.T.No. 8211647	V. Sai Phani H.T.No. 8204053

ఎంసెట్-2013

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
V.V. Vineeth H.T.No. 6407114	R.K. Yenukoti H.T.No. 8224025	M. Jagadeesh Reddy H.T.No. 8206025	SSK Venkatesh H.T.No. 8410135	Chekuri Rithvik H.T.No. 6406224	Avuthu Praveena H.T.No. 6405344	N. Sowtham Reddy H.T.No. 8403334	S. Chiranjeevi H.T.No. 8222043	S. PRAGNA H.T.No. 5907059	K. SUKUMAR H.T.No. 6405288	R.H. Sri Thej H.T.No. 8202051	TNC PRANAV H.T.No. 5901038	BHAVYA REDDY A H.T.No. 6202275	P. LIKHITHA H.T.No. 8202481	BAYYE SWAPNA H.T.No. 8216291	C. VIVEKAN REDDY H.T.No. 5001826	K. RAJKUMAR AGRAWAL H.T.No. 6402252	GANESH YALLA BANDI H.T.No 8212043	M. VAISHNAVI H.T.No. 8216041	K. SUJITH REDDY H.T.No. 8208031

ఎంసెట్-2013 మెడికల్ లో 100 లోపు ర్యాంకులు

21	23	24	25	26	27	28	29	30	31	32	33	34	36	37
Y. Saikaustubh H.T.No. 5901145	K. Alekya H.T.No. 8216031	G. Abhinav H.T.No. 6405298	P. ABHIJITH H.T.No. 6402254	J. Sridutt H.T.No. 8412141	B. Mounika H.T.No. 8409131	P. Sowmya H.T.No. 6401099	M. Swetha Reddy H.T.No. 6405348	G. A. Y. Manaswini H.T.No. 6406109	K. S. Krishna H.T.No. 8222041	K.S. Sravani H.T.No. 8405141	Y. Abhiram H.T.No. 5902022	V.S. Phani H.T.No. 8204053	K.C. Ramesh H.T.No. 6106319	K.L. Anil Chandra H.T.No. 8224023

38	39	41	42	43	44	45	46	47	48	49	50	51	52	53
A.K. Chary H.T.No. 5962201	B. Snehitha H.T.No. 8225037	G.V.K. VAMSHI H.T.No. 8201031	M. Ranadheer H.T.No. 8217019	J.S. Shraddha H.T.No. 6002390	A. Suguna Sree H.T.No. 6401075	C.V. Monika H.T.No. 8226039	CH. Rahul H.T.No. 6405320	CH. PRAGNITHA H.T.No. 5702085	K. Venkatesh H.T.No. 8213037	BH DLN Manogna H.T.No. 6405387	T.B. Krishna H.T.No. 6805237	N.D.K. Sashidhar H.T.No. 8222285	R. Sadanand H.T.No. 5905749	K. M Teja H.T.No. 8212857

54	55	56	57	58	59	60	61	62	63	64	65	66	67	68
C. C Anil Kumar H.T.No. 8207035	G M Srinivas H.T.No. 8223053	E D Eswaramma H.T.No. 8210029	E. Sohan H.T.No. 6405336	K R Karthick H.T.No. 8212867	K. Safiuddin H.T.No. 6302589	P. Sri Lakshmi H.T.No. 8214241	T.C. SRAVANTHI H.T.No. 6406389	K. Akhil Yadav H.T.No. 6405330	G. Sarnaik H.T.No. 6403140	S. Yogendra H.T.No. 8202206	S S A Talaslia H.T.No. 5907085	K. TRISHALA REDDY H.T.No. 6405652	J C Kanth H.T.No. 8204695	A V S Suresh H.T.No. 8206027

69	70	71	72	74	75	76	77	78	79	80	81	83	84	85
Y Y Mohan H.T.No. 5764009	A S R C Murthy H.T.No. 5706107	V Keerthi Reddy H.T.No. 6402039	P Srija H.T.No. 6004162	N. JAGADEESH H.T.No. 6001348	B Rithwik H.T.No. 6002496	G Harika H.T.No. 6407148	N P Reddy H.T.No. 8216039	DARPAN SOHNI H.T.No. 5906299	V S Sashank H.T.No. 8222036	S Dheeraj Reddy H.T.No. 8211647	C G Varma H.T.No. 8214021	R Tejaswini H.T.No. 6106695	C G Raju H.T.No. 8202038	T K Pavan Kumar H.T.No. 8224031

86	87	88	89	90	91	92	93	94	95	96	97	98	99	100
G Ramesh H.T.No. 6401246	M Akhila H.T.No. 6403137	Y Mithun Rao H.T.No. 8222180	SREEJA MUVVA H.T.No. 5901119	C S Chandana H.T.No. 8408117	B Aparna H.T.No. 6407144	NIVEDITHA REDDY H.T.No. 5903521	R Saravana Kumar H.T.No. 8106375	E Varshitha H.T.No. 6405373	B Srihitha Reddy H.T.No. 6406129	M Suhas H.T.No. 5904445	S M Khasim H.T.No. 8212045	NSL SUSMITHA H.T.No. 7604269	D Manjeera H.T.No. 6003277	B. KOMAL H.T.No. 7605273

ఎంసెట్ - 2013

స్టేట్ ర్యాంకులు	నారాయణ శ్రీచైతన్య ర్యాంకులు	ర్యాంకుల %
మొదటి 10 ర్యాంకుల్లో	10	100%
20 ర్యాంకుల్లో	20	100%
50 ర్యాంకుల్లో	47	94%
100 ర్యాంకుల్లో	95	95%
500 ర్యాంకుల్లో	437	87%
1000 ర్యాంకుల్లో	857	86%
2000 ర్యాంకుల్లో	1657	83%

ఎంసెట్-2013 100 లోపు **95** ర్యాంకులు

నారాయణ శ్రీచైతన్య విద్యాసంస్థలు

చైనా బ్యాచ్ MPL CO ప్రోగ్రామ్ అడ్మిషన్లకై సంప్రదించండి :

హైదరాబాద్, కాచిగూడ, హిమ్- హైదరాబాద్	మచిలీపట్నం, విజయవాడ	వేదవ్యాస్ - వైజాగ్	వేదవ్యాస్ - తిరుపతి	వేదవ్యాస్ - నెల్లూరు
9247088401, 9246060613	9246405924	9290035103	9490000627	9912043003

★ పై ఫలితాలన్నీ శ్రీచైతన్య, నారాయణ, శ్రీ శర్వాణీ ఎడ్యుకేషనల్ సొసైటీల సౌజన్యంతో ప్రకటించినవి

నీట్ - 2013

స్టేట్ ర్యాంకులు	నారాయణ శ్రీచైతన్య ర్యాంకులు	ర్యాంకుల %
మొదటి 10 ర్యాంకుల్లో	10	100%
20 ర్యాంకుల్లో	18	90%
50 ర్యాంకుల్లో	44	88%
100 ర్యాంకుల్లో	84	84%

నీట్ - 2013 లో 100 లోపు **84** స్టేట్ ర్యాంకులు

Eye Ads

నారాయణ శ్రీచైతన్య (చైనా) బ్యాచ్‌లో అడ్మిషన్లు కోరువారు వివిధ ప్రదేశములలోని చైనా బ్యాచ్ క్యాంపస్‌లను డైరెక్టుగా సంప్రదించి మాత్రమే అడ్మిషన్లు తీసుకొనవలెను. మరెక్కడైనా తీసుకున్న అడ్మిషన్లు పరిగణలోకి తీసుకొనబడవు.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com